# మనం
## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | ఫిబ్రవరి 22 | 2023 | పేజీలు 11




## ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలి.

### జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్

పుట్టపర్తి, ఫిబ్రవరి21: మనం న్యూస్
ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ బసంత కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి పరిధిలోని ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లపై ఎన్నికల రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టీఎస్ చేతన్,ఆర్డీవో భాగ్యరేఖ, తదితరులు పాల్గొన్నారు.

మిగతా 09 ▸▸



## జగన్మోహన్ రెడ్డిని కలసిన ఎమ్మెల్సీ అభ్యర్థి మంగమ్మ గంగాధర్

మడకశిర, ఫిబ్రవరి 21, మనం న్యూస్:

అనంతపురము జిల్లా నుంచి బీసీ మహిళకు పెద్దపీట వేస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా హిందూపురం మాజీ ఎంపి ఎస్.గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మకు అవకాశం కల్పించినందుకు మంగళవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సిఎం కు శాలువాకప్పి పుష్ప గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపింది.సిఎం ను కలసిన వారిలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి.ఉషా శ్రీచరణ్,మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి కన్వీనర్ పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్,వైసిపి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానిపల్లి గంగమ్మ తదితరులు కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



07

## ఏసీబీ వలలో లంచాల వీఆర్ఓ

పాస్ బుక్కులో పేరు మార్చేందుకు ముప్పతిప్పలు పెట్టిన గాండ్లపర్తి వీఆర్ఓ నరసింహులు

ఏసీబీకి ఫిర్యాదు చేసిన బాధిత రైతు

లంచం తీసుకుంటుండుగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



## వైకాపా బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

- వాల్మీకి రాష్ట్ర నేత పొగాకు రామచంద్రకు సూచించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.

అనంతపురం ఫిబ్రవరి 21 మనం బ్యూరో

రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికలలో 175 సీట్లు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాల్మీకి రథయాత్ర సారధి రాష్ట్ర వాల్మీకి నాయకుడు పొగాకు రామచంద్ర కు సూచించాడు.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటాలో వాల్మీకి సాని పల్లి మంగమ్మకు అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగమ్మ తో పాటు, పొగాకు రామచంద్ర, మంత్రి ఉషశ్రీ చరణ్ ఎమ్మెల్యే శంకర్ నారాయణ,సీనియర్ నాయకుడు గుట్టూరు శ్రీరాములు, వైశాలి జయశంకర్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొగాకు రామచంద్ర భుజం తట్టి రామచంద్రన్న నీవు వైకాపా బలోపేతం కోసం రాష్ట్రమంతా తిరగాల్సి ఉందని, అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ వైకా పా విజయం కోసం కృషి చేయా లని ముఖ్యంగా వాల్మీకుల అందరిని చైతన్య పరిచేందుకు రాష్ట్రమంతా తిరగాల్సి ఉందని, నీ సేవలను పార్టీ గుర్తించుకుం టుందని తెలిపాడు. సార్ బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం తొందరగా పూర్తి చేయాలని అసెంబ్లీ సమావేశాల లోపు మంచి శుభవార్త మాకు తెలపాలని, మమ్ములను ఎస్టీ జాబితాలో చేరిస్తేబోయ, వాల్మీకులు అందరూ నీ ఫోటో పెట్టుకుని పూజిస్తామని రామ చంద్ర కోరగా వెంటనే స్పం దించిన ముఖ్యమంత్రి బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశానికి కట్టుబడి ఉన్నానని, బోయ, వాల్మీకుల దీర్ఘకాలిక సమస్యను తప్పకుండా తీరుస్తాను. ఏక సభ్య కమిషన్ రిపోర్టు వచ్చిన వెంటనే వచ్చే అసెంబ్లీ సమావే శాలలో బిల్ పాస్ చేయించి కేంద్రానికి పంపి ఎస్టీ పునరు ద్ధరణ చేసే బాధ్యత తీసుకుంటా నని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పొగాకు రామచంద్ర తెలిపాడు

## సీఎం జగన్ రెడ్డి ఏపీని బీహార్ చేస్తున్నారు



- ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని రావణకాష్టంలా మారుస్తున్నారు
- గన్నవరం ఘటనకు సీఎం జగన్ సమాధానం చెప్పి తీరాలి
- టీడీపీ కార్యాలయంతో పాటు, మా నేతలపై దాడులు చేసి, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తారా
- ఇంతకన్నా అరాచకం ఎక్కడైనా చూశారా
- గన్నవరం ఘటనపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, ఫిబ్రవరి 21 మనం ప్రతినిధి :

ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సీఎం జగన్ రెడ్డి రావణకాష్టంలా మారుస్తున్నారని అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ వర్గీయుల దాడి పట్ల సునీత తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నేతలపైనే దాడులకు పాల్పడటమే కాకుండా ఇప్పుడు ఏకంగా పార్టీ

మిగతా 09 ▸▸


10 అక్రమంగా తరలిస్తున్న 50.87 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.

అధికారులు లేక వెలవెల బోయిన ఎంపీడీవో కార్యాలయం 11

ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి. 08

మృత్యుంజయ హెూమాన్ని అడ్డుకుంటాం 06


09

## ఫ్యాక్షన్ నియంత్రణ కోసం నిరంతర నిఘా కొనసాగించాలి.

- డి.ఐ.జి. రవిప్రకాష్.



జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన డి.ఐ.జి.

# గృహ సారథులు.. సచివాలయ కన్వీనర్లు

# సైనికుల్లా పని చేయాలి





- నాటి చంద్రబాబు.. నేటి జగన్ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించండి
- వైస్సార్సీపీ ప్రభుత్వంలో సామాజిక విప్లవం కొనసాగుతోంది
- 2 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్
- దుష్ట చతుష్టయం పైన మనం పోరాటం చేయాలి
- గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై. ప్రణయ్ రెడ్డి

**కూడేరు, ఫిబ్రవరి 21( మనం న్యూస్) :**

జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలనను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో గ్రామ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై. ప్రణయ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఉరవకొండ పట్టణం, మధ్యాహ్నం మండలంలోని గ్రామాల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు సంబంధించిన శిక్షణా సమావేశాలు స్థానిక బైపాస్ దేవాంగ కల్యాణ మండపంలో జరిగాయి. జేసిఎస్ పట్టణ కన్వీనర్ ఆసిఫ్, మండల జేసిఎస్ కన్వీనర్ తేజోనాత్ అధ్యక్షతన వేర్వేరుగా జరిగిన ఈసమావేశాల్లో ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి, ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం గర్వపడే విధంగా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న' అన్న నినాదంతో ముందుకు సాగుతూ అభివృద్ధి ఫలాలు అందుకుంటున్న లబ్ధిదారులకు జగనన్న ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను వివరించాలని కోరారు. 2024లో గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మీరు చేయాల్సిందల్లా నాడు చంద్రబాబు పాలనకు నేటి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు సవివరంగా వివరించాలన్నారు. అదే విధంగా సంక్షేమ ఫలాలు అందని వారు ఎవరైనా ఉంటే వారికి తక్షణమే న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ప్రతి ఒక్కరిని జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇచ్చేలా చూసే బాధ్యత మీదే అన్నారు. ఈరోజు రాష్ట్రంలో సామాజిక విప్లవం నడుస్తోందని జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర కులాల వారికి పెద్దపీట వేస్తూ సమన్యాయం చేస్తున్నారన్నారు. గతంలో రాజ్యాధికారంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వాలు ఏవి లేవని ఆ ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన దాదాపు ఈ నాలుగేళ్లలో రూ. 2 లక్షల కోట్లకు పైగా నగదును ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందించారని చెప్పారు. ఇవన్నీ ప్రజలు చెబుతూనే మారో వైపు జగన్మోహన్ రెడ్డిపై కక్ష కట్టినట్టుగా వ్యవహరిస్తున్న చంద్రబాబు, ఈనాడు, ఏబీఎన్, టీవీ 5 అనే ఈ దుష్ట చతుష్టయం చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించి తిప్పి కొట్టాలని కోరారు. 175 స్థానాలు గెలవాలనే జగన్ లక్ష్యానికి అనుగుణంగా 2024 ఎన్నికల్లో ఉరవకొండలో వైస్సార్సీపీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా యువ నాయకుడు అనిల్ కుమార్ గౌడ్

**గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 21:**

గుంతకల్ పట్టణంలోని ఏడవ వార్డు నందు రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించడం జరిగినది గుంతకల్ నియోజకవర్గపు ఇన్చార్జి జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ జగన్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు పన్నుల భారం నిత్యవసర వస్తువుల పెరుగుదల అస్తవ్యస్తమైన పాలన తదితర అంశాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర పాలన బాగుండాలంటే రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని తెదేపాను గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రము రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందుతారని వివరించారు ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు అనిల్ కుమార్ గౌడ్ టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురువ సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంతో మంది పేద ప్రజల ఆకలి తీరుస్తున్న వైయస్సార్ వైవిఆర్ క్యాంటీన్

**గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 21:**

నన్ను నమ్మి నన్ను ఆదరించిన ప్రజలకు ఎంత చేసినా తక్కువే అన్న ఉద్దేశంతో గుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డి ముందుకు పోతున్నారు. పేద ప్రజల కడుపు నింపాలన్న ఉద్దేశంతో వైయస్సార్ వైవిఆర్ క్యాంటీన్ ప్రారంభించి 6రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టడం నేటికి దాదాపు 210 రోజులు కావస్తున్నా ఏమాత్రం నాణ్యతలో రాజీ కాకుండా రోజురోజుకు మంచి పౌష్టికాహారం తో ఎంతోమంది పేద ప్రజలకు భోజనం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు అంతేకాకుండా భోజనంతో పాటు వారు త్రాగడానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను క్యాంటీన్ పక్కనే తన సొంత నిధులతో నిర్వహిస్తూ ఎవ్వరికి కూడా ఏమాత్రం ఇబ్బంది లేకుండా ముందుకు కొనసాగు తున్నారుఅటువంటి ఈ కార్యక్రమాన్ని చూసి ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి గారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ ఇలాంటి మహానుభావుడు మాకు ఎమ్మెల్యే గా దొరకడం మా అదృష్టంగా భావిస్తున్నామని భవిష్యత్తులో కూడా వెంకట్రాం రెడ్డి గారే మాకు ఎమ్మెల్యేగా ఉంటే బాగుంటుందని పలువురు ప్రజలు అభిప్రాయపడ్డారు



## రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మాజీ ఎంపీ నిమ్మల...

**గోరంట్ల ఫిబ్రవరి 21 మనం న్యూస్**

గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు టిడిపి హిందూపురం పార్లమెంట్ మైనారిటీ సెల్ సెక్రెటరీ అజముతుల్లా మేనల్లుడు,ఎస్ హాజీ రహమతుల్లా సాబ్ మనుమడు సౌఖత్ ఆలీ కు కదిరి పట్టణానికి చెందిన ఆన్సర్ బాషా వీధిలో ఉండు సయ్యద్ నయీముల్లా కుమార్తె ముబీన్ భాను ను కదిరి పట్టణంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ లో వద్దగల ఆల్మైర్ మసీదు యందు నిఖా కార్యక్రమం గత ఆదివారం బంధుమిత్రులతో కలిసి జరిగింది. తదనంతరం మంగళవారం గోరంట్ల మండల పరిధిలోని తిప్పరాజుపల్లి వద్దనున్న మద రాసాలో రిసెప్షన్ కార్యక్రమం విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,హిందూపురం పార్లమెంట్ టిడిపి మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప తన టిడిపి అనుచర వర్గంతో కలసి వధూవరులను ఆశీర్వదించి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హాజీ రహమతుల్లా నిమ్మల కిష్టప్పను పూలమాలతో సత్కరించి శాలువతో ఘనంగా సన్మానించారు.

## గంగామత సమాజాన్ని ఎస్టివర్గంలో చేర్చాలి.




**బళ్ళారి ఫిబ్రవరి 21 మనం ప్రతినిధి.** ప్రధానంగా బెస్తర కులానికి చెందిన, గంగామతస్తులు వీటిలోని, కర్ణాటకలో ప్రధానంగా పిలువబడే కూలి, బార్కి, మొగ వీర, ఉప కులాలతో జీవనం సాగిస్తున్న వారందరినీ, ఎస్టీ క్యాటగిరి లో చేర్చేందుకు కేంద్రానికి సిఫారసు చేయాలంటూ, మంగళవారం సమాజం ప్రముఖులు డిమాండ్ చేశారు. పత్రికా భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రధానంగా తమ కులాలకు చెందిన వారు మత్స్య పరిశ్రమలు నమ్ముకున్న వారిని, మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా ఇతర కులవృత్తులను ఎంచుకొని రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్నట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం మౌలాలి పేర్కొన్నారు. అనేక సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పాలించిన వివిధ పార్టీలు తమను ఓటు బ్యాంకులుగా వాడుకోవడం బాధాకరమన్నారు. స్వయానా ప్రధానికి తమ సమస్యలను దృష్టికి తీసుకోలేనా ఎలాంటి పరిష్కారం కాలేదన్నారు. గంగా మతంతో పట్టు ఇతర ఉప కులాలకు చెందిన వారు కడుపు పేదరికంలో జీవనం సాగిస్తున్నట్టు వీరికిఎలాంటి రాజకీయ ప్రాతినిథ్యం గాని,ఆర్థిక వనరులు గాని సమకూర లేదన్నారు. ఎప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు తమ సమస్యను అర్థం చేసుకొని, తమ ప్రధాన పొలంతో పాటు ఇతర ఉపకులాలను ఎస్టీ కోటగిరిలో చేర్చాలని కోరారు. మొదటినుండి తమ శాంతియుతంగానే ఉద్యమం కొనసాగిస్తున్నట్టు, తమ సమస్య ఏ పార్టీ పరిష్కరించకపోతే, పోరాటం తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమాజం ప్రముఖులు పంపాపతి, యమునేష్, నాగరాజా లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహక ధర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.

**బళ్లారి, ఫిబ్రవరి 21 మనం ప్రతినిధి.**



జిల్లాలో రైతులు పండించిన దాన్నే ప్రోత్సాహక ధరలు కింద కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ గిద్దాములను ఏర్పాటు చేసినట్టు జిల్లా అధికారి పవన్ కుమార్ మాలపాటి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ ఆదేశాల మేరకు, బళ్లారి గ్రామీణ ప్రాంతాలలోని రైతులు తమ ధాన్యాలను, ఏపీఎంసీ ఆవరణంలో ఏర్పాటు చేసినప్రభుత్వ గోడౌన్ లో అమ్ముకోవచ్చని, అలాగే జిల్లా పరిధిలోని సిరిగుప్ప పట్టణంలోని మార్కెట్ యార్డ్ఆవరణంలోనూ, కంప్లీ పట్టడం లోనే మార్కెట్ యార్డ్ ఆవరణంలోనూ ప్రోత్సాహక ధర కింద రైతుల పండించే ధాన్యాలను కొనుగోలు కేంద్రా లుప్రారంభించినట్టు, జిల్లాలోని రైతన్నలు ఈ ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# ఉరవకొండ పట్టణ గృహ సారథులతో సమావేశం





**ఉరవకొండ,ఫిబ్రవరి 21( మనం న్యూస్)**

పట్టణంలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు.స్థానిక బైపాస్ దేవాంగ కల్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు వై. విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై. ప్రణయ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా కృషి చేయాలని, బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని గృహ సారథులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్న వారి నుండి కాపాడాలి..

## తెదేపా నాయకులు డిమాండ్.



తెదేపా నాయకులు వినిత పత్రం అందజేస్తున్న దృశ్యం.

**కూడేరు ఫిబ్రవరి 21( మనం న్యూస్)**

స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించుకున్నారని అలాంటి వారిపై ప్రభుత్వ ఇంటి స్థలాలను ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కూడేరు తెలుగుదేశం పార్టీ నాయకులు మండల డిప్యూటీ తాసిల్దార్ కు వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీ యందు కొంతమంది లబ్ధిదారులు ఒక్కొక్కరు నాలుగు ప్లాట్లు స్వాధీనం చేసుకుని ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని అన్నారు అలాగే 570 సర్వే నెంబర్ యందు ఎకరా భూమి స్వాధీనం చేసుకున్నారని 483 సర్వేనెంబర్ యందు 15 ప్లాట్లు కొంతమంది ఆక్రమించుకున్నారని. ఎమ్మార్వో ఆఫీస్ కాలనీ, పార్క్ కాలనీ, జాతీయ రహదారిపై నిర్మిస్తున్న దాబా పైన అధికారులు వెంటనే చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, జగనన్న కాలనీ యందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నివాసము లేని వాళ్లకు ఇంటి పట్టాలు కానీ ఇండ్లు గాని మంజూరు చేయలేదని వారు ఆరోపించారు, గొల్ల శేఖర్ కు ప్రభుత్వం ఇంటి పట్టాలు రెవెన్యూ అధికారులే మంజూరు చేసి ఇప్పుడు ఖాళీ చేయడం ఎంతవరకు సమంజసం అని డిటి మధుసూదన్ రావును అడగగా గతంలో జరిగిన సంఘటనలకు బాధ్యులము మేము కాదని కానీ మాపై అధికారులు ఉత్తర్వులు మేరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు తెలుగుదేశం నాయకులు రాసి ఇచ్చిన వితపత్రం ఎందు సమస్యలు ఏవైతే ఉన్నావో సాధ్యమైనంతవరకు వాటిపై విచారించి చర్యలు తీసుకుంటామని నాయకులకు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపిటీసీ భాస్కర్ గౌడ్, అంటే ఎర్రి స్వామి, బొమ్మినేని శ్రీధర్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ఎద్దుల సుధాకర్ నాయుడు, శివశంకర్, హరి, సాకిల నరేష్, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు..

# మడకశిరలో అటవీశాఖ అధికారులు ఉన్నట్టా? లేనట్టా?

## - రెవెన్యూ అధికారుల కళ్ల ముందే పచ్చని చింతచెట్లు నాశనం

**మడకశిర, ఫిబ్రవరి 21, మనంన్యూస్:**

15 మడకశిరలో అటవీశాఖ అధికారులు,సిబ్బంది ఉన్నట్టా? లేనట్టా అంటూ ప్రజలు చర్చించుకోవడం కన్పించింది.స్థానిక రెవెన్యూ అధికారులు,సిబ్బంది కళ్ళముందే పచ్చని చింత చెట్లు నేలకొరగడం చూస్తుంటే ఇక్కడ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కేయడం విచారకరమని రైతులు, ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు.గత 15రోజుల నుండి సుమారుగా 60 చెట్ల దాకా చింత చెట్లను కొట్టేసారు. మడకశిరకు ఒక కిలోమీటర్ దూరంనందు ఈదారుణం చోటు చేసుకుంది,ఎటువంటి అనుమతులు లేకుండా ఇలాచెట్లను కొట్టివేయడం అపరాధం, మడకశిర నందు సుమారుగా ఫారెస్ట్ అధికారులు,సిబ్బంది, రెవెన్యూ అధికారులు,సిబ్బంది కూడా అక్కడ మడకశిర నందు ఉన్నప్పటికి రోడ్డు పక్కనే ఇంత దారుణం జరుగుచున్న పట్టించుకోని అధికారులపట్ల ప్రజలు పలు అనుమానలను వ్యక్తం చేసారు.ఒకపక్కన అడవులుకాలి బూడిదైపోతుంటే కొన్ని వేలవృక్షాలు మొక్కలు అగ్నికి ఆహుతి





అవుతున్నప్పటికి పట్టించుకునే నాథుడే కనబడక పోవడంపట్ల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం కన్పించింది.ఇప్పటికైనా అటవీశాఖ,రెవెన్యూ ఉన్నతస్థాయి అధికారులు,స్పందించి వీటిపై వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రజలు కోరారు.

**అధికారులకు మనవి:** పర్యావరణం రక్షించుకోవడం ప్రతి మనిషి కర్తవ్యం, చెట్లను నరకడం తప్పుకాదు అనుమతులు తీసుకొని చెట్లను కొట్టవలెను.అనుమతులు లేనిచో అలాంటివారు ఎవరైనా శిక్ష అర్హులుగా పరిగణించి అలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకుందాం అంటూ పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి అధికారులను,ప్రజలను కోరారు.

## గన్నవరం టిడిపి కార్యాలయంపై

# దాడి అమానుషం

## - బిసి సాధికారత వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప

**మడకశిర,ఫిబ్రవరి 21,మనంన్యూస్:**



కృష్ణ జిల్లా గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసిపి గుండాలు దౌర్జన్యం చేస్తూ దాడికి పాల్పడడం అమానుషమని రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రమైన రొళ్ల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి తరపున సైకిల్ గుర్తుతో గెలిచిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ని ప్రశ్నించిన టిడిపి కార్యదర్శి దొందు చిన్నపై దౌర్జన్యానికి పాల్పడమే కాకుండా ఆయన వాహనాన్ని తగులబెట్టడం,అక్కడికే ఆగకుండా అతని ఇంటిపై దాడికి పాల్పడడం చూస్తుంటే ఇంతకీ మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా? లేదా గుండాల రాజ్యంలో ఉన్నామా అన్న అనుమానలను ఆయన వ్యక్తం చేసారు. దాడిని ఖండిస్తూ పోలసులకు పిర్యాదు చేసేందుకు వెళ్లిన టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిని పోలీసులు ఎక్కడికి తీసుకువెళ్లారో ఇప్పటికి తెలియకపోవడం అతి దారుణమన్నారు. మాజీ సిఎం చంద్రబాబు,మాజీ మంత్రి నారా లోకేష్ లకు ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే వైసిపి శ్రేణులు ఇలా టిడిపి శ్రేణులపై దాడులు,దౌర్జన్యలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఏది ఏమైనను 2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని అప్పుడు వడ్డీతోపాటు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషణ్, మాజీ సర్పంచ్ సన్నమారే గౌడ్, యువనాయకుడు వి.పి నవీన్ కుమార్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ రామన్న,తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ దొనప్ప

**డి హిరేహాల్, ఫిబ్రవరి 21 మనం న్యూస్ :**

డి హిరేహాల్ మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన చాకలి వన్నుర స్వామి అకస్మాత్తుగా మృతి చెందారు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కురుబ దొనప్ప మృతుడి ఇంటికి వెళ్ళి నివాళులుఅర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం మృతుడి ఎల్ల వేళలా కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చేకూర్చారు అనంతరం మృతుడికి సంబందించిన వైఎస్సార్ భీమా విషయమై అధికారులతో విచారించి ఆమోదం పొందిన వెంటనే తక్షణ ఆర్థిక సహాయం కింద 10000 పది వేల రూపాయలు సర్పంచ్ కురుబ దొనప్ప, పంచాయితీ కార్యదర్శి రాజు చేతుల మీదుగా మృతుడి భార్య జ్యోతి కి అందించారునందు వైఎస్సార్ భీమాకు సంబందించిన మిగతా 90000 తొంభై వేల రూపాయల సొమ్ము త్వరలోనే కుటుంబ సభ్యుల ఖాతా నందు జమ అయ్యేలా చేస్తామని తెలిపారు.

## సిద్ధి లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

**గుంతకల్లు మనం న్యూస్ ఫిబ్రవరి 21:**కర్ణాటక రాష్ట్రంలోని సిరుగుప్ప మండలం సూగూరు గ్రామంలో సిద్ధ లింగేశ్వర స్వామి నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంతకల్ గౌరవ శాసనసభ్యులు వైవెంకట్రాంరెడ్డి



అనంతరం స్వాములు ఆయనను ఘనంగా సత్కరించారు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు మీ కుటుంబానికి ఉంటాయని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు

# పాఠశాలకు సరస్వతి, వినాయకుని విగ్రహాలు వితరణ...





**• గురు శిష్యుల అనుబంధాన్ని కొనియాడుతూ గురుభక్తితో గురువును సన్మానించిన ప్రియ శిష్యురాలు... జిహెచ్ విజయశ్రీ...**

గోరంట్ల ఫిబ్రవరి 21 మనం న్యూస్

ధార్మికమైన సన్మానాలకు సత్కారాలకు కొండాపురం గ్రామం. ఈ గ్రామంలో శివరామ శర్మ కుటుంబ సభ్యులు తన తండ్రి శివరాం ఫౌండేషన్ తో ఎన్నో సేవా కార్యక్రమాలు అనునిత్యము చేస్తూనే ఉన్నారు. శివరామ శర్మ కూతురైన జిహెచ్ విజయశ్రీ అదే కోవలోనే నడుస్తూ తండ్రి మరియు సోదరుల విలువలను కాపాడుతూ తనదైన శైలిలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న రచయిత్రి, సేవాగుణ తత్పురాలు జిహెచ్ విజయ శ్రీ.... ఈ సేవా భావంతోనే తను పుట్టిన గ్రామం కొండాపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు మండల పరిధిలోని కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన మాజీ డిజిపి అరవిందరావు తమ్ముడు నాగరాజు సహాయ సహకారము జిహెచ్ విజయ శ్రీ ఇరువురి సహాయ సహకారంతో పాఠశాలకు విద్యకు ఆదిదేవుడైన వినాయకుడు సరస్వతీదేవి విగ్రహాలు మరియు పూజ కార్యక్రమానికి కావలసిన వస్తు సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జిహెచ్ విజయ శ్రీ కి చదువు నేర్పిన అలనాటి అభిమాన గురువర్యులు జ్ఞాని, బహు ప్రజ్ఞాశాలి,పండితుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు మహమ్మద్ అలీ ముఖ్య అతిథిగా పలువురికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిహెచ్ విజయ శ్రీ గురువు పై ఉన్న అమితానందమైన గురుభక్తితో అలనాటి గురువైన మహమ్మద్ అలీ కి పూలమాలలతో సత్కరించి దృశ్యాలతో సన్మానిస్తూ తన గురువును కొనియాడుతూ చాటుకున్నారు చాటుకున్నారు. తద నంతరం తోలుబొమ్మలాట కళాకారులు లేపాక్షి గ్రామ నివాసులు గోవిందప్ప రత్నమ్మలకు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి దంపతులకు మరియు ఉపాధ్యాయ బృందానికి పూలమాలతో, శాలువుల తో ఘనంగా సత్కరించి మెమొంటోళ్లు అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో

**జిహెచ్ విజయ శ్రీ మాట్లాడుతూ....**

భారతీయ సనాతన సంప్రదాయాల్లో గురు స్థానం చాలా గొప్పదని ఎంతెంతో విద్యను అభ్యసించిన వారైనా గురు అనుగ్రహం లేకుంటే ఆ విద్యలు వారికి కావలసిన సరైన జ్ఞానము సముపార్జనకు ఉపయోగపడవు. కొందరు గురువులు అత్యంత ప్రసన్నులై శిష్యులు అడుగడుగునా మార్గ నిర్దేశం చేస్తే కొందరు గురువులు మాత్రం శిష్యులు నిబద్ధతను సత్య ధర్మాన్ని ప్రతిక్షణం వారిని జ్ఞానమార్గంలో నడిపి తమంత వారిగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నం చేస్తారు. ఒక ఉత్తమ గురువు లభించడం ఎలాగైతే శిష్యులు అదృష్టమో, అలాగే ఒక మంచి సాధకుడు అయిన శిష్యులు ఎన్నుకోవడం కూడా ఆ గురువు బాధ్యతగా చెప్పవచ్చుని, ఒక ఉత్తమ శిష్యుడు తయారైనప్పుడే ఆ గురువుకు కూడా సార్ధకతఅని, ఒక్కసారి శిష్యునిగా స్వీకరిస్తే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలక తమంత స్థాయికి తీసుకురావడానికి గురువులు అహర్నిశలు శ్రమిస్తారు. అలాంటి శిష్యులకు గురువులు తమ సర్వశక్తులు దారిపోస్తారు. అందుకే ప్రతి మానవుని జీవితంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనది. గురు శిష్య బంధంలో శిష్యుని చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నమే గురువుకు ప్రియ శిష్యులుగా మారుస్తుంది. నిజమైన గురుశిష్య సంబంధం అతీతమై ఉత్కృష్టమైనదిగా ఉంటుందని, అందుకే దేవుని నమ్మిన వారు ఉండవచ్చు గాని, గురువును నమ్మని వారు దాదాపు అరుదే అని చెప్పవచ్చు. గురు కృప ఉంటే దైవ కృప కూడా సులభ తరమవుతుందని చెప్పవచ్చు. అందుకే... మాతృదేవోభవ... పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ., అన్నారు. పెద్దలు తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ఆ జన్మకు ఒక సార్థకృతం చేకూర్చేది ఒక గురువు మాత్రమే. ఒక విధంగా చెప్పాలంటే తల్లిదండ్రుల కు తమ పిల్లల మీద మమకారం ఉండడం అత్యంత సహజం. కానీ....ఎటువంటి రక్త సంబంధం లేకుండా కేవలం సేవా తత్వముతో సదా విరజిల్లే గురువే తల్లిదండ్రుల కంటే గొప్పవారని ఆమె తెలిపారు .అందువల్ల విద్యార్థిని,విద్యార్థులు బాగా చదువుకొని మన గ్రామానికి మన రాష్ట్రానికి దేశానికి ఉపయోగ పడేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని మన పుట్టిన గ్రామానికి మన వంతు సహాయంగా ఏదో ఒకటి చేయాలని ఆమె తెలిపారు అందులో భాగంగా పుట్టిన గ్రామంలో ఉన్న పాఠశాల లో ఉన్న విద్యార్థుల కోసం సరస్వతి మరియు వినాయకుని విగ్రహం అందజేస్తున్నామని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత వెంకటరమణ, ఎంపీటీసీ సునంద జయచంద్రారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ వెంకటరమణమ్మ, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పంచాయతీ సెక్రెటరీ శంకర, సచివాలయ సెక్రటరీ రాజశేఖర్, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వెంకటరమణప్ప,లక్ష్మీ నరసప్ప,చలపతి, తలారిచలపతి ,హైదరవలి తదితరులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగనమల జె సి ఎస్ మండల కన్వీనర్ గా వెంకటరమణ

### వెంకటరమణను ఘనంగా సత్కరించిన వైసిపి నేతలు




సింగనమల ఫిబ్రవరి 21 మనం న్యూస్

సింగనమల మండలం పరిధిలోని శివపురం గ్రామం చెందిన వెంకటరమణ సింగనమల మండలం జై సి ఎస్ మండల కన్వీనర్ గా వైసిపి నేతలు ఎంపిక చేశారు అనంతపురం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వైసిపి జిల్లా అధ్యక్షుడు పైలా పైలా నరసింహులు ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరి సాంబశివారెడ్డి సింగనమల ఎమ్మెల్యే జొన్న గడ్డల పద్మావతి సింగిల్ విండ్ మండల అధ్యక్షుడు బొమ్మన శ్రీరామారెడ్డి నియోజకవర్గ పరిశీలకుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో జై సి ఎస్ మండల కన్వీనర్ గా ఎంపిక చేయడం జరిగినది ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తమ పైన నమ్మకం ఉంచి ఇంత బాధ్యతను అప్పగించారు తమకు ఈ పదవిని కేటాయించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా తనపై ఉంచిన నమ్మకాన్ని క్రమశిక్షణతో పనిచేస్తానని సభ మూలికంగా తెలియజేశారు అనంతరం వెంకటరమణ సింగనమల ఎమ్మెల్యే జొన్న గడ్డల పద్మావతికి బొమ్మన శ్రీరామ రెడ్డికి పైల నరసింహులుకు ప్రభుత్వ విద్య సలహాదారునికి ఆలూరు సాంబశివరెడ్డికి పూలమాలతో సత్కరించారు.

## టీడీపీ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ కేలుసు పెట్టడం సరికాదు

**• టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు**




అనంతపురం రూరల్, ఫిబ్రవరి 21, మనం న్యూస్ :

తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసి టీడీపీ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం సరి కాదని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన రోజుగా పరిగణించడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ, అత్యాయత్నం కేసులను బనాయించడం సరి కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు సిద్ధాంతపరమైన విధానాలు ఉన్నాయని, వాటిని కూడా ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. అదేవిధంగా గుండా, రౌడీ, గ్యాంగ్ స్టార్ వంటి భావజాలం నుండి వచ్చిన వల్లభనేని వంశీ ఈయొక్క విధ్వంసానికి ప్రధాన సూత్రధారుడని అతనిపై ప్రధానమైన కేసులు బనాయిం చాలని, అలజడులు, అరాచకాలు సృష్టించాలని ముందుగానే తన కుటుంబాన్ని హైదరాబాదులోకి మార్చి ఏదైతే నిన్న పార్టీ కార్యాలయం పై దాడి జరిగినదో దాడికి ముందు కొన్ని నిమిషాల వరకు ఆయన గన్నవరంలో ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కడే వారి అనుయాయులకు సూచనలు ఇచ్చి అక్కడ నుంచి వెళ్లిన వెంటనే పార్టీ కార్యాలయంపై దాడి, వాహనాలు తగలబెట్టడం జరిగిందని, దీనంతటికీ వల్లభనేని వంశీ నైతిక బాధ్యత వహిస్తూ తెలుగుదేశం పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, భవిష్యత్తులో గన్నవరంలో జరగబోవు ప్రతికారానికి వంశీ, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన దండు శ్రీనివాసులు.

సింగనమల ఫిబ్రవరి 21 మనం న్యూస్

శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన గవ్వలమునెమ్మ, గవ్వలు కుళ్ళాయప్ప కుమారుడు రాజశేఖర్ వివాహం కు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు మంగళవారం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో సుధాకర్ నాయుడు,నల్లప్ప, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కార్యక్రమానికి తరలి రండి : దండు శ్రీనివాసులు.

శింగనమల ఫిబ్రవరి 21 మనం న్యూస్ :

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నేడు లిపశ్చిమరాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నామిషన్ వేస్తున్నారని ఈ కార్యక్రమానికి తెలుగు దేశం కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నేడు మధ్యాహ్నం 12 గంటలకు అనంతపురంలోని హౌసింగ్ బోర్డ్ డ్రైవర్స్ కాలనీ లోని పారడైజ్ ఫంక్షన్ హాల్ కు చేరుకోవాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు.





# కెఆర్‌పిపి అభ్యర్థి లక్ష్మి అరుణను అధిక మెజారిటీతో గెలిపించండి.

బళ్లారి, ఫిబ్రవరి 21 మనం ప్రతినిధి.

రాబోయే విధాన సభ ఎన్నికల్లో, బళ్లారి సిటీ స్థానం నుండి, ప్రథమంగా తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయించుకునే అందుకోసం, కె ఆర్ పి పి తరఫున పోటీ చేస్తున్న మాజీమంత్రి, మైనింగ్ కింగ్ గాలి జనార్దన్ రెడ్డి సతీమణి, లక్ష్మీ అరుణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని. ఆమె కుమార్తె శ్రీమతి బ్రాహ్మణి రాజీవ్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని తొమ్మిదవ వార్డ్ పరిధిలో, కె ఆర్ పి పి కార్యకర్తలు నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి గాలి జనార్దన్ రెడ్డి కుమార్తె బ్రాహ్మణి రెడ్డి మాట్లాడుతూ, తన తండ్రి బళ్ళారి సమగ్ర అభివృద్ధి తో పాటు, పేద ప్రజల అభ్యున్నతి కోసం, రాజకీయాలలో ప్రవేశం చేశారని, అనివార్య కారణాలవల్ల ఆయన బళ్ళారికి దూరంగా ఉండాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆశల సాధనం కోసం లక్ష్మీ అరుణ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు, ఆమెన్ గెలిపించేందుకు ప్రతి మహిళ నడుంబిగించాలని కోరారు. ఈ సందర్భంగా కెఆర్పిపి మహిళా శక్తి విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి సీసీ హేమలత, పార్టీ జిల్లా అధ్యక్షురాలు హంపి రమణ, బళ్ళారి మీడియా ఇంచార్జ్ మల్లికార్జున ఆచారి, వనజ శ్రీదేవి హాయేషా నసీమా అమీనా, అమృతాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నామినేషన్ కార్యక్రమానికి తరలి రండి.

## సింగనమల ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ




శింగనమల ఫిబ్రవరి 21 మనం న్యూస్ : పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా నేడు పశ్చీమరాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నామిషన్ వేస్తున్నారని ఈ కార్యక్రమానికి తెలుగుదేశం కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నేడు మధ్యాహ్నం 12 గంటలకు అనంతపురంలోని హౌసింగ్ బోర్డ్ డ్రైవర్స్ కాలనీలోని పారడైజ్ ఫంక్షన్ హాల్ కు చేరుకోవాలని బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో కోరారు.



# రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయమ్ గురించి నేర్చుకొనుట

అమరాపురం, ఫిబ్రవరి 21, మనం న్యూస్:

మడకశిర డివిజనకు రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయం గురించి నేర్చుకొనుట మరి అధ్యయనం కోసం సత్యసాయి జిల్లా ప్రకృతి వ్యవసాయ డీపీఎం లక్ష్మానాయక్ గారి ఆధ్వర్యంలో నెథర్లాండ్ దేశం నుంచి జోరిస్ హెల్మాన్ అను ఆ దేశం నుంచి రీసెర్చ్ చేయడం జరిగింది. ఆయన అన్ని మండలాలు తిరుగుతూ ప్రకృతి వ్యవసాయామ్ చేస్తున్న రైతులతో మాట్లాడి వారు చేస్తున్న మేడోల్స్ చూసి క్షున్నంగా తెలుసుకొంటున్నాడు. అతని వెంట డివిజన్ యాంకర్ కం ఎంటి పీ రమేష్ ఉంటు టెక్నికల్గా వివరిస్తున్నారు. అతను 20రొజులు ఇక్కడే ఉంది ప్రకృతి వ్యవసాయ పొలాలు చూస్తాడు.

# గ్రామ ప్రజలకు సేవలు చేయడం సంతోషకరం : సర్పంచ్ వైఎన్ భాగ్యమ్మ

హిందూపురం మనం న్యూస్ ఫిబ్రవరి 21



వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ ప్రత్యేక శ్రద్ధతో దేవుని దీవెనలతో ఓటర్ మహానుభావుల ఆశీస్సులతో గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కిరికెర గ్రామపంచాయతీ సర్పంచ్ వై ఎన్ భాగ్యమ్మ పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి నేటికీ(21-2-23) 2 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం హిందూపూర్ రూరల్ కిరికెర సచివాలయంలోవార్డ్ మెంబర్లు సమక్షంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఇంటికే పరిమితమైన మహిళ అయినా తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకొని ప్రజా సమస్యలు తీర్చే భాగ్యం కల్పించిన గ్రామపంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ సహాయ సహకారాలు వైస్ సర్పంచ్ వార్డ్ మెంబర్లు సలహాలు సూచనలతో పాటు ప్రభుత్వ అధికారుల ప్రోత్సాహంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు తన రెండు సంవత్సరాల పరిపాలన కాలంలో కనీస మౌలిక సదుపాయాల కోసం అధిక ప్రాధాన్య త ఇచ్చి ప్రజలకు అండగా ఉన్నామన్నారు రాబోవు మూడేళ్లలో మరింత అభివృద్ధి చేసి కిరికెర పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వార్డ్ మెంబర్లు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వి. రఘు కిశోర్ సేవలు భావితరాలకు ఆదర్శం

అనంతపురం. ఫిబ్రవరి 21 మనం న్యూస్




బహుముఖ ప్రజ్ఞాశాలి, మానవతావాది. ప్రముఖ జర్నలిస్ట్ వి. రఘు కిశోర్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని... భావితరాలకు ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని పలువురు వ్యక్తులకు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఇవాళ ప్రెస్క్లబ్ లో నిర్వహించిన వి రఘు కిషోర్ సంతాప సభలో పలువురు రాజకీయ ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు, రఘు సమకాలీకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు సి. విశ్వనాథ్, ఆజాద్, మార్కెండేయులు, ప్రభాకర్ నాయుడు, భోగేశ్వర్ రెడ్డి, టి. రామాంజనేయులు మాట్లాడుతూ జర్నలిజాన్ని తన వృత్తిగా ఎంచుకున్న కిషోర్ వృత్తిపట్ల అంకితభావంతో సమాజ సేవకు జీవితాన్నిధారపోసారని తెలిపారు. తొలినాలలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన రఘుకిషోర్ ఎంతోమందికి మార్గదర్శికంగా నిలిచారని చెప్పారు. విశాలాంధ్ర, సాక్షి, ఆంధ్రజ్యోతి, వార్త పత్రికలలో వివిధ స్థాయిలో పనిచేసిన కిషోర్ వార్తలతో సమాజాన్ని చైతన్య పరిచారని... ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపారని తెలిపారు. ఈనెల 12న తన 67వ జన్మదిన అన్ని జరుపుకున్న రఘు కిషోర్ ఈనెల 15న తుది శ్వాస విడిచారని చెప్పారు రఘు భౌతికంగా లేకపోయిన ప్పటికీ ఆయన ఆశయాలు జర్నలిజంలో ఆయన సాధించిన విజయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కార్టూన్లు, రచనల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించారని గుర్తు చేసుకున్నారు. కిశోర్ సమకాలికులు వి. కె. రంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే జర్నలిస్టుల పాత్ర కీలకమని చెప్పారు.. కిశోర్ పాత్రికేయుడు గానే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి, మానవతావాదిగా గుర్తింపు పొందాదాని... తన వృత్తికి న్యాయం చేయాలని నిరంతరం పరితపించే వారిని చెప్పారు. వైసిపి నాయకులు కెవి రమణ మాట్లాడుతూ రఘు కిషోర్ లాంటి జర్నలిస్టులు సమాజంలో అరుదుగా ఉంటారని.... నిబద్ధతగల పాత్రికేయుడని కొనియాడారు. రఘు కిషోర్ తో కలిసి వివిధ పత్రికల్లో పని చేసిన పాత్రికేయులు ఆయనతో తమకున్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు పయ్యావుల ప్రవీణ్, బుడ శ్రీనివాస్ రెడ్డి, చౌడప్ప, కె. పి. కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రసూల్, సనప రామకృష్ణ,, ప్రదీప్ రెడ్డి శిక్షావలి పసులూరి ఓబులేసు ఎస్ బికారి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి వారి సిడిమాను ఉత్సవం

## - ఏర్పాట్లను పర్వేక్షించిన సిఐ తహసీల్దార్ లు





అమరాపురం, ఫిబ్రవరి 21,మనంన్యూస్: అమరాపురం మండలంలోని ప్రసిద్ధిగాం చిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవంలో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం సిడిమాను ఉత్సవ ఒను భక్తులు వైభవంగా జరుపుకు న్నారు.ఈ ఉత్సవం ఏర్పాట్లుపై దేవాలయంనకు చెందిన కైవాడస్తులతో సిఐ ఎం.సురేష్ బాబు,స్థానిక తహసీల్దార్ సురేష్ కుమార్ తదితరులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి పలు సూచనలు,సలహాలు నిచ్చారు.సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలను జరిపించి సిడిమానుకు పూజలు నిర్వహించి సంప్రదాయం ప్రకారం గా ముందుగా పలువురు సిడిమా ను ఎక్కి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం భక్తులు,చిన్న పిల్లలు, సిడిమా నుపై కూర్చుని తమ మొక్కు బడుల ను తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయాకమిటి చైర్మన్ మంజునాథ్,స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి దేవాలయంనకు సంబందించిన కైవాడస్తులు, ఆలయ అర్చకులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వర్గీయ నందమూరి తారక రత్న ఘన నివాళి.

ఉరవకొండ ఫిబ్రవరి 21 మనం న్యూస్ : పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టీడీపీ మండల, పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ నందమూరి తారక రత్న కి ఘన నివాలర్పించారు. నాయకులు తారకరత్న అభిమానులు అందరూ సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో మంజూరు చేసిన 566పట్టాలు కోర్టు కేసు లో ఉన్నందున వాటికి బదులుగా వైఎస్ఆర్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత పట్టాలకు బదులుగా హామీ పత్రాలు మంజూరు చేశారు. కానీ హామీ పత్రాల మంజూరు చేసి మూడు సంవత్సరాలు గడుస్తున్న నిరుపేదలకు మాత్రం ఇంటి స్థలాలను చూపించలేక పోతున్నారని ఉరవకొండ డిప్యూటీ ఎమ్మార్వోని కలిసి వినతి పత్రం అందజేశారు. వీలైనంత త్వరగా హామీ పత్రాలు పంపిణీ చేసిన 566మందికి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. లేని పక్షంలో దశల వారీగా తెలుగుదేశం పార్టీ తరఫున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజనేయులు, ప్యారం కేశవానంద, మోపిడి



గోవిందు, ఇంద్రావతి వెంకటేశులు,చిన్న ముష్టూరు రాంబాబు, వ్యాసాపురం సర్పంచ్ సీతారాముడు, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూరు రామకృష్ణ, ఆమిద్యాల ఆనంద్, ఎస్సీ సెల్ వరప్రసాద్, నింబగల్లు సిద్ధప్ప,శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, ఈడిగ విశ్వనాథ్, ఈడుగా వేణు, వడ్డే బాబు కురువ రమేష్,వడ్డే లాలు స్వామి, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, రహమతుల్లా, బంగారు షాప్ శమ్ము, పామిడి నూర్, బుడెన్, షేక్షావలి, ప్యారం భరత్, మీసేవ కుమార్, ధన, బన్నీ, శివ, నాగరాజు, బాలసంతు మహేష్, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్ట్ చేయాలి

గవర్నర్ జోక్యం చేసుకోవాలి

గన్నవరం టిడిపి కార్యాలయం దాడిని ఖండించిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్

అనంతపురం, ఫిబ్రవరి 21 మనం న్యూస్ :

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై జరుగుతున్న దాడులపై తక్షణమే రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, నగర అధ్యక్షులు సిమెంటు పోలన్న మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కక్షపూరితంగా, వ్యవహార శైలితో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడడం దారుణం అన్నారు. మొన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపైన, నిన్న గన్నవరం టిడిపి కార్యాలయంపైన వైసీపీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు దాడి చేస్తున్న వారిని అరెస్టు చేయకపోగా, ఖండించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేయడాన్ని




తప్పుపట్టారు. నేటికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పట్టాభిరామ్ ఆచూకీ పోలీసులు తెలపకపోవడం ఆక్షేపనీయమని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అప్రజాస్వామిక విధానాలపైన, దాడులపైన, అత్యాచారాలపైన రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాత్రపై ఆరా తీయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా నాయకులు కనుమ చౌదయ్య, రాజేష్ నాయక్, పెద్దన్న, బ్యాళ్ల నాగేంద్ర, రాము, చంద్రాయుడు, కొండ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుంజయ హోమాన్ని అడ్డుకుంటాం

- విశ్వవిద్యాలయాలు విజ్ఞానం కోసమా..? అంధ విశ్వాసల కోసమా..?
- ఎన్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల

అనంతపురం, ఫిబ్రవరి 21 మనం న్యూస్ :

మూఢ విశ్వాసాలు ప్రారద్రోలాల్సిన విశ్వవిద్యాలయాలే వాటిని పెంచి పోషిస్తూ మృత్యుంజయ హోమాలు జరపడం తగదని, ఈ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల పేర్కొన్నారు. ఇటీవల కాలంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న దాదాపు 25 మంది మరణించగా, ఈ మరణాల నుంచి యూనివర్సిటీ ఉద్యోగులను రక్షిస్తామని ఉప కులపతి మృత్యుంజయ హోమాన్ని చేయాలని నిర్ణయించి అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వడాన్ని నిరసిస్తూ.. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ యనమల మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్యావిధానాన్ని అనుసరిస్తూ తమ మేధస్సుతో పరిశోధనలు చేసే



విధంగా విద్యార్థులను తయారు చేయాల్సిన విశ్వవిద్యాలయాలన్ని.. ఎస్కేయూ ఉపకులపతి అంధ విశ్వాసాల వైపు, మూఢనమ్మకాల వైపు తీసుకెళ్లే విధంగా ఈనెల 24న నిర్వహించబోయే మృత్యుంజయ హోమం కర్యక్రమన్ని అడ్డుకుంటామని ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల తెలిపారు.

# ఏడాది పాటు జనసేన కార్యాలయానికి అద్దె వితరణ

- పార్టీ బలోపేతానికి పత్తి చంద్రశేఖర్ విశేష కృషి

అనంతపురం, ఫిబ్రవరి 21 మనం న్యూస్ :

జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా నని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజక వర్గ బాధ్యులు పత్తి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. అందులో భాగంగా ఓడిసి మండలంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాల య నిర్వహణకు ఒక సంవత్సరం పాటు అద్దెను అందించే దుకు పత్తి చంద్రశేఖర్ ముందు కు వచ్చారు. జనసేన మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, ఉపాధ్య క్షులు కొండబోయిన సతీష్ కి నగదును అంద జేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో రానున్న సార్వత్రి క ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని చంద్రశే ఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్త లు పత్తి చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించి.. మీ సారధ్యంలో పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.



జనసేన కార్యాలయానికి సంవత్సరం అద్దె అందజేస్తున్న పత్తి చంద్రశేఖర్



# విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్ రెడ్డిపై విద్యార్థి సంఘాల ఫిర్యాదు

అనంతపురం, ఫిబ్రవరి 21 మనం న్యూస్ :

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నాడని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఆర్జెడి ప్రతాప్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని మంగళ వారం రాప్తాడు సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి మాట్లాడుతూ..

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజ్యంగ బద్దంగా విధులు నిర్వహించాల్సిన విద్యాశాఖ ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి ఓ ప్రైవేటు స్థలంలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలతో మద్యం పార్టీలు చేశాడని మండిపడ్డారు. సాక్ష్యాధారాలతో ఆర్జేడీ ప్రతాప్ రెడ్డి నిర్వాకం సోషియల్ మీడియాలో వైరలవుతున్నా ఎన్నికల కమిషన్, పోలీస్ ఉన్నతధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు.తప్పు చేసిన వారిని వదిలిపెట్టి ఇదేమిటని ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులనుపై కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆర్జెడి ప్రతాప్ రెడ్డి, జిల్లాలోని ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు,అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులతో మందు, విందు రాజకీయాలు చేయడంపై ఎన్నికల కమిషన్ స్పందించాలని డిమాండ్ చేశారు.

విందు రాజకీయాలను సాక్ష్యాధారాలతో నిరూపించిన విద్యార్థి సంఘాల నాయకులను పీకల దాకా మద్యం సేవించిన ఆర్జెడి ప్రతాప్ రెడ్డి నానా దుర్భాషలాడి తన దిగజారుడు తనాన్ని నిరూపించుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తక్షణమే ఆర్జెడి ప్రతాప్ రెడ్డి, మందు పార్టీలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ పుల్లారెడ్డి తోపాటు అతని అనుచరులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో

# దూదేకులకు అన్యాయం

- నూర్ బాషా దూదేకుల సంఘం వ్యవస్థాపకులు నూర్ మహమ్మద్



మాట్లాడుతున్న దూదేకుల నూర్ భాషా వ్యవస్థాపకులు నూర్ మొహమ్మద్

అనంతపురం, ఫిబ్రవరి 21 మనం న్యూస్ :

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన 16 ఎమ్మెల్సీ పదవుల అభ్యర్థుల ఎంపికలో దూదేకుల సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్కరికి ఇవ్వకపోవడం అన్యాయమని నూర్ బాషా దూదేకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ మహమ్మద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 20లక్షల మంది దూదేకుల కులాస్తులు ఉన్నారన్నారు. అయితే దూదేకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తారనే నమ్మకంతో గత ఎన్నికల్లో మా వర్గ ప్రజలంతా వైసీపీ ప్రభుత్వం అధికారంలో రావడానికి, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కష్టపడి పనిచేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రకటించిన ఎమ్మెల్సీ పదవుల్లో మొండిచేయి చూపడంతో దూదేకుల ప్రజలంతా ఆవేదన గురౌతున్నారని, రాజకీయ, ప్రాధాన్యత ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు పనిచేయాలని తనకు అనేక మంది దూదేకుల సంఘం నాయకులు, కులాస్తులు అడుగుతున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు 5 నుంచి 7 నుంచి అసెంబ్లీ టికెట్లు, రెండు ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు.

**అనంత ఎమ్మెల్యే టికెట్ ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి**

ముస్లిం మైనారిటీ జనాభా అత్యధికంగా ఉన్న అనంతపురం అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని కచ్చితంగా ముస్లిం మైనారిటీలకే వచ్చే ఎన్నికల్లో కేటాయించాలని నూర్ మహమ్మద్ కోరారు. నగరంలో దాదాపు 60 వేల మంది ముస్లిం మైనారిటీలు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు ఓటముల్లో శాసిస్తారన్నారు. కచ్చితంగా రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు టికెట్ ఇస్తే ముస్లిం, మైనారిటీలందరు ఐక్యంగా గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నూర్ బాషా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు నబీరసూల్, గౌరవ అధ్యక్షులు పి.నిజామ్, నాయకులు డి. మస్తాన్ వలి, రామాంజినేయులు, గౌస్ పీరా, అలీబాబా, గౌను, దాదా ఖలాందర్ తదితరులు పాల్గొన్నారు.



## కొర్రకోడు గ్రామానికీ అప్ఫు ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్త చేయూత




**కూడేరు, ఫిబ్రవరి 21, మనం న్యూస్ :**

మండల పరిధిలోని కొరకోడు గ్రామంలో ఫ్లోరైడ్ ఎక్కువ గా ఉంది. ఈ సమస్యను కోరకొడు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ అప్ఫు ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ దృష్టికి తీసుకుపోవటంతో సంస్థ సానుకూలంగా స్పందించి కొఱ్ఱకొడు గ్రామాన్ని సందర్శించి మంచినీటికి బోరు అమర్చారు ఈ సందర్భంగా మంచి నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు అంత ఆనందం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కృషి చేసిన సర్పంచ్ చంద్ర శేఖర్ యాదవ్‌కు అప్ఫు ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ కు కృతజ్ఞతలు తెలియచేశారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం వేడుకలు...



**రామగిరి ఫిబ్రవరి 21 మనం న్యూస్ :**

మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు కవుల వేషధారణలతో శ్రీకృష్ణదేవరాయల వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు మాధవి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదనం గూర్చి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా అమ్మ ప్రేమ ఎంత తీయగా ఉంటుందో మన మాతృభాష కూడా అంతే తీయగా ఉంటుందని, తెలుగు భాషను మరువకూడదని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు సూచించారు. తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించే నృత్య గీతాలను విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్...

### ముద్దాయి వద్ద నుండి మద్యాన్ని... ద్విచక్ర వాహనం స్వాధీనం... ముద్దాయిని కోర్టుకు తరలింపు.... సిఐ సుబ్బరాయుడు....



**గోరంట్ల ఫిబ్రవరి 21 మనం న్యూస్ :** మండల పరిధిలో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని ద్విచక్ర వాహనాన్ని మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు.. పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు గ్రామానికి చెందిన సి. సుబ్బరాయుని కుమారుడు చిగిచెర్ల హరి ( 23 ) అను అతను గోరంట్ల మండల పరిధిలో కోరేవాండ్లపల్లి క్రాస్ వద్ద మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో ద్విచక్ర వాహనంలో కర్ణాటక నుండి ఆంధ్రాకు 192 హైవాట్స్ చెర్రీ విస్కీ పాకెట్స్ 90 (మీ.లీ ) కర్ణాటక మద్యం టెట్రా పాకెట్స్ తరలిస్తున్న సమయంలో ముద్దాయిని పట్టుకొని అరెస్టు చేసి, అతని వద్దనున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని పెనుగొండ కోర్టుకు హాజరు పరచడం జరిగిందని సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

## గన్నవరం టిడిపి కార్యాలయంపై

# వైసీపీ దాడి పిరికిపంద చర్య.

### ఓటమి భయంతోనే వైసిపి రౌడీ మూకల దాడులు.



**ధర్మవరం. ఫిబ్రవరి 21 మనం న్యూస్**

విజయవాడ వద్ద గల గన్నవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన వై.సీ.పి. దాడి పిరికిపంద చర్యగా స్థానిక తెలుగుదేశం నాయకులు అభివర్ణించారు. మంగళవారం సాయంత్రం పట్టణ టీ డి పి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో దేశం నాయకులు మాట్లాడుతూ ఓటమి భయంతోనే వై సీ పి రౌడీ మూకలు దాడులకు పాల్పడ్డాయన్నారు. జరిగిన దాడులు దౌర్జన్యాలను పరిశీలిస్తే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా అనే అనుమానం కలుగుతోందన్నారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర గవర్నర్, కేంద్ర హెూంశాఖ జోక్యం చేసుకోవాలని దేశం నాయకులు డిమాండ్ చేశారు. దాడులకు ఉసిగొల్పిన గన్నవరం ఎమ్మెల్యే వంశీని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. రాష్ట్రంలో అరాచక, విధ్యంసకర పాలన, కొనసాగుతోందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో , వైసిపి అల్లరి మూకలు జరిపిన దుశ్చర్య సంఘటనలపై స్థానిక దేశం నాయకులు తీవ్రంగా స్పందించారు.రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందన్నారు. వైసిపి నాయకులు అధికార మదంతో కళ్ళు నెత్తికెక్కి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల పై దాడులు కొనసాగిస్తూనే ,మహిళల పై కూడా అత్యాచారాలు, దాడులు చేస్తున్నారన్నారు.ఈవిదంగా దాడులు, దౌర్జన్యాలు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికే ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. మరోపక్క సామాన్య ప్రజానీకంపై కూడా దాడులు చేస్తున్న వైసిపి గూండాలు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్,మైన్ లలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారన్నారు. ఇది సహించరానిదని తెదేపా నాయకులు అన్నారు. గన్నవరం సంఘటనలో వైసిపి నాయకులే రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడి ఆతర్వాత గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సృష్టించారన్నారు. టిడిపి కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు,ఫర్నిచర్లను ధ్వంసం చేయడమే కాకుండా అక్కడున్న తెదేపా నాయకుల కార్లను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టడం దేనికి సంకేత మని తెదేపా నాయకులు ప్రశ్నించారు. గన్నవరంలో జరిగిన దాడులన్నీ వైసిపి ప్రభుత్వ ప్రేరేపితమైన దాడులు గానే భావించాల్సి వస్తోందన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకుల పైనే దాడులు చేసి,తిరిగి తెలుగుదేశం పార్టీ నాయకుల పైనే పోలీసులు కేసులు కట్టడం అన్యాయమన్నారు.పోలీస్ ఉన్నత అధికారులు వాస్తవాలు గ్రహించి తక్షణమే గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడులకు మూల సూత్రధారి అయిన గన్నవరం ఎమ్మెల్యే వంశీని అరెస్ట్ చేసి శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, నాయకులు పురుషోత్తం గౌడ్,అంబటి సనత్ కుమార్, తెలుగుమహిళ నాయకురాలు సాహెబ్బి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో లంచాల వీఆర్ఓ





**రాప్తాడు మనం న్యూస్ ఫిబ్రవరి 21:** రాప్తాడు మండలం జి.కొత్తపల్లి పంచాయతీకి చెందిన యాలేటి ప్రదీప్ కుమార్ రెడ్డి గారి తండ్రి లక్ష్మి రెడ్డి గారికి గాండ్లపర్తి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 14-7లో 5.50 ఎకరాల డి-పట్టా భూమి ఉండేది. ప్రదీప్ కుమార్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో 11.01.2021 న మరణించారు.అతని తండ్రి చనిపోయిన కొన్ని నెలల తర్వాత, అతని తల్లి లక్ష్మి దేవి తన పేరు మీద పై భూమిని మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసింది. ఈ భూమికి సంబంధించి ఫారం 1-బి, అగంగల్లు జారీ చేసినా ఈ భూమికి సంబంధించిన పాసు పుస్తకం అందలేదు. మొదట 18.01.2023న ఫిర్యాదుదారు తల్లి గాండ్లపర్తి సచివాలయ కార్యాలయం ద్వారా పాసు బుక్ రీప్లేస్మెంట్ కొరకు దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తు తో పాటు భూమికి సంబందించిన అన్ని పత్రాలు అందజేసినా కూడా కారణం లేకుండా అప్లికేషన్ తిరస్కరించడం జరిగింది. ఈ విషయమై గాండ్లపర్తి వీఆర్వో నరసింహులుని ఫిర్యాదు దారుడు కలవగా పాసు బుక్ మంజూరు కొరకు రూ.4 వేలు రూపాయలు లంచం డబ్బు డిమాండ్ చేసినాడు. ఈ విషయమై ఫిర్యాదు దారుడు అవినీతి నిరోధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 14400 కి ఫిర్యాదు చేయగా అనంతపురం ఏసీబీ ఆఫీసు వారు తక్షణమే స్పందించి డి.ఎస్.పి శ్రీ కంజాక్షన్ గారి ఆధ్వర్యంలో నిందితుడు ఫిర్యాదు దారుడి వద్ద నుండి రాప్తాడు మండలం జి.కొత్తపల్లి గ్రామంలోని గ్రామ సర్పంచ్ నివాసంలో రూ.4 వేలు రూపాయలు లంచం డబ్బు తీసుకుంటుండగా వల పన్ని రెడ్ హాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భం గా ఏసిబి డి.ఎస్.పి శ్రీ కంజాక్షన్ మాట్లాడుతూ ఎవరైనా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి లంచం డబ్బు డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100కి గాని,ఏసీబీ మొబైల్ యాప్ లో గాని ఫిర్యాదు చేసి తగిన న్యాయం పొందవలసినదిగా తెలియచేయడం అయినది.

ఈ రైడ్ నందు ఎసిపి డిఎస్పీ శ్రీ కంజాక్షన్ తో పాటు అనంతపురము ఏసీబీ ఇన్స్ స్పెక్టర్స్ మోహన్ ప్రసాద్, శంకర్ రెడ్డి, శాంతిలాల్, శివ గంగాధర్ రెడ్డి, ఎస్ఐ లు హరి నాథ్ రెడ్డి, నరేంద్ర భూపతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర్లకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించిన సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి రుణపడి ఉంటాం..

**కూడేరు ఫిబ్రవరి 21 ( మనం న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వడ్డెర కులస్తులకి చట్టసభల్లో రెండు ఎమ్మెల్సీ స్థానాలు కు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కూడేరు మండల సింగిల్ విండో చైర్మన్ వడ్డే గంగాధర వడ్డెర్ల కులస్తుల తరఫున సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు, అలాగే వడ్డే కులం చెందిన నాకు సింగల్ విండో అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యేవిశ్వేశ్వర్ రెడ్డి అన్నకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు, ఈ సందర్భంగా వడ్డే గంగాధర్ మాట్లాడుతూ పార్టీకి విధేయుడుగా ఉండి పార్టీ కోసం కార్యకర్తల సమస్యల కోసం అనునిత్యం అందుబాటులో ఉండాలని రాబోయే ఎన్నికలలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేగా విశ్వా అన్నను ఎమ్మెల్యేగా చేయడమే ప్రథమ కర్తవ్యం అని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ కోసం ఇన్ని సంవత్సరాల నుండి సేవ చేస్తూ ఉన్నందుకు నాకు వడ్డెర కులస్తులైన నేను అదృష్టగా ఎన్నిక చేయడం ఇది ఒక్క వైఎస్సార్ పార్టీ కే సాధ్యమవుతుందని అన్నారు. ఉరవకొండ నియోజకవర్గం వడ్డెర్ల సంఘం నాయకులు ఎమ్మెల్సీలుగా ఏసురత్నంకు, కైకలూరు వెంకటరమణకు ఎమ్మెల్సీగా ఎన్నికల లో పాల్గొనుటకు అవకాశం ఇచ్చినందుకు సీఎంకు మరోసారి, కార్యక్రమంలో భీమేష్ బాబు, ఆంజనేయులు, గోవిందరాజులు, మల్లికార్జున, హంపయ్య, ఎర్రి స్వామి, మోహన్, బాలాజీ, వెంకటేష్, బాలకృష్ణ, భీమ లింగ, నాగరాజు, లాలు స్వామి తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే గంగాధర్



## సర్పంచులుగా ఎన్నికై 2సంవత్సారాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సన్మానం

పామిడి, ఫిబ్రవరి21 మనం న్యూస్ : స్థానిక మండల పరిధిలోని పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో పామిడి మండల సర్పంచులుగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పామిడి మండలం మండల జెడ్పిటిసి లావనూరు శోభ మధుసూదన్ రెడ్డి ఎంపీపీ భోగాతి మురళీ మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో సర్పంచులకు శాలువాలతో, పూలమాల తో సన్మానం చేయడం జరిగింది. ఆతరువాత వారు మాట్లాడుతూ ఇలాగే సర్పంచులు అందరూ కలిసి మి గ్రామాలలో వైఎస్ఆర్ సీపీ పార్టీ నీ ఇంకా బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీలు సౌభాగ్య ఓబులేసు, కాయల మహేష్ ,కన్వీనర్ నారాయణ రెడ్డి , ఎంపీటీసీలు , సర్పంచులు, ఎన్నారై కుమార్ రెడ్డి , జోజోడే కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 24న సుంకల పార్వతీ దేవి రథోత్సవం.



విడపనకల్లు ఫిబ్రవరి 21 మనం న్యూస్ : విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామములో వెలసిన సుంకలా పార్వతి దేవి రథోత్సవం ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. రథోత్సవం సంధర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఆంధ్ర, కర్ణాటక నుండి వచ్చే భక్తులు కోసం గ్రామస్తులు మౌళికవసతులు ఏర్పాటు చేస్తున్నారు. పాల్తూరు సర్పంచు భ్యులారాణి రాజశేఖర్ రథోత్సవం కోసం ఆలయం చుట్టూ చెత్త చెదారం ఎత్తి వేయించారు. సుంకలా పార్వతీ దేవి రథోత్సవానికి రావాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఆయన తనయుడు ప్రణయ్ రెడ్డిఆహ్వానించారు. సర్పంచు భ్యులారాణి రాజశేఖర్ , సహకార సొసైటీ సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, రామలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త బోయ నాగరాజు తదితరులు ఆహ్వానించారు. ఉండ బండ వీరభద్ర స్వామి అన్న దాన కమిటీ అధ్యక్షుడు శివానంద అలియాస్ ధని, గ్రామస్తులు ఆహ్వానించారు.

## ఉపాధ్యాయ,పట్టభద్రుల విభాగం ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి.సిపిఐ నేత మధు.

ధర్మవరం. ఫిబ్రవరి 21 మనం న్యూస్: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల విభాగం ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను మొదటి ప్రాధాన్యత క్రమంలో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని అయన నిర్వహించారు.కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజుల గురించి ఓటర్లకు వివరించారు.ఓట్లను అభ్యర్థించారు. అభ్యర్థులు చిత్తశుద్ధితో పనిచేస్తారని, ప్రజలకు అందుబాటులో వుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.కనుక కత్తి నరసింహా రెడ్డి,పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కత్తి నరసింహా రెడ్డి అధ్యాపక, ఉపాధ్యాయ, ఉద్యమ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన్నారు. ఇరువురిని ఎమ్మెల్సీలుగా గెలిపించుకొని, వారి సేవలను వినియోగించు కోవాలని అయన కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, నాయకులు మేడాపురం అభి, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు జయశంకర్, రవితోపాటు మురళి తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి.

### డిఆర్ఓ. కొండయ్య





పుట్టపర్తి ,ఫిబ్రవరి 21 మనం న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సెక్టార్, రూట్ ఆఫీసర్లు తమ విధులను బాధ్యత యుతంగా నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య విజ్ఞప్తి చేశారు.మంగళవారం సత్యసాయి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సెక్టార్, రూట్ ఆఫీసర్లకు సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.తగు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ముఖ్యంగా ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. సెక్టర్, రూట్ ఆఫీసర్లు, పిఓలు, ఏపీవోలు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. సెక్టర్ అధికారులు ముందస్తు ప్రణాళిక బద్ధంగా ఆయా పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి అవసరమైన మేరకు సౌకర్యాలను గుర్తించి వాటిని పూర్తి చేయాలన్నారు. ఇదివరకే ఎన్నికల నిర్వహణ విధులు నిర్వర్తించిన అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని యధావిధిగా విధులు నిర్వహించాలన్నారు. ఈ అంశంలో ఈనెల 24 లోగా నివేదిక రూపంలో తనకు సమర్పించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని మార్చి 12 లోగా తరలించేందుకు వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సులను పుట్టపర్తి ప్రధాన కేంద్రం నుండి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రూట్ ఆఫీసర్లు కూడా తమకు అప్పగించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.అలాగే ఆయా మండలాలకు సంబంధించిన పిఓలు,ఏపీవోలకు అందుబాటులో ఉండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు సహకరించాలన్నారు.మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అయన కోరారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ తో పాటు సెక్టార్ రూట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభ్యుదయం కోసం అందరం కలసి పనిచేద్దాం

కుందుర్పి మనం న్యూస్ ఫిబ్రవరి 21

మండల కేంద్రంలో అభయ ఫౌండేషన్ ఎస్.కె ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో గ్రామీణ మహిళల స్వయం ఉపాధికై మూడునెలల పాటు జరుగుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభోత్సవం సందర్భంగా...గ్రామాభివృద్ధి కోసం అందరం కలసి పనిచేద్దామని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర పిలుపునిచ్చారు.తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం... తన సొంత ఊరు అభివృద్ధికై ఎస్.కె.లెనిన్ బాబు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని... భవిష్యత్తులో అభయ ఫౌండేషన్, ఎస్.కె.ఛారిటబుల్ ట్రస్టుతో కలసి కుందుర్పి మండల వ్యాప్తంగా గ్రామీణ యువత, విద్యార్థుల కోసం మరిన్ని నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు రవికాంత్ రమణ,గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ వి.కె .పద్మావతమ్మ మాట్లాడుతూ... ఇప్పుడు శిక్షణ తీసుకుంటున్న మహిళలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని...టైలరింగ్‌లో నైపుణ్యం సంపాదిస్తే అద్భుతమైన అవకాశాలు మీ ముందుకే వస్తాయని...ఇందుకు శక్తివంచన లేకుండా కృషిచేయాలని అన్నారు... తనవంతుగా శిక్షణ తీసుకుంటున్న మహిళలందరికీ అభయ ఫౌండేషన్ తో కలసి ఉచితంగా కుట్టుమిషను అందిస్తానని రవికాంత్ రమణ అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్.కె లెనిన్ బాబు మాట్లాడుతూ...



కుట్టు మిషన్ కార్యక్రమం ప్రారంభిస్తున్న నిర్వాహకులు

తమ గ్రామంలో మహిళా సాధికారత కోసం...టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించిన అభయ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని...మరింత ఉత్సాహంతో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు జెడ్.పి.టి.సి. రాధాస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూరురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బీ.జి. సోంసనాథ్ గ్రామ పెద్దలు రామమూర్తి, నాగరాజు,పాలాక్షి మాట్లాడుతూ... కుందుర్పి మండలంలో అభయ, ఎస్.కె ఛారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని... ఇందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియచేస్తూ... తమవంతు సహకారం అందిస్తామన్నారు. స్థానిక సింగల్ విండో కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం నాడు ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎస్.కె చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు లెనిన్ బాబు టి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గాయకుడు లక్ష్మణ మూర్తి తన పాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు జయరామప్ప, ఉమాదేవి, గిరి, శ్రీకాంత్, దిలీప్, జగదీష్, యశోద, సావిత్రమ్మతో పాటు టైలరింగ్ టీచర్ అంబుజా, వివిధ గ్రామాల నుండి ఎన్నికైన 36 మంది మహిళా విద్యార్థులతో పాటు ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నూతన్ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం వితరణ

**• వాల్మీకులు ఐక్యతతో విగ్రహ ప్రతిష్టాపనను దిగ్విజయంగా నిర్వహించాలి**

**• వాల్మీకి నియోజకవర్గం అధ్యక్షుడు ఎన్ బండి కిష్టప్ప**

రాయదుర్గం, ఫిబ్రవరి 21, మనం న్యూస్,

బొమ్మనహల్ మండల పరిధిలోని కురవల్లి గ్రామంలో నూతనంగా మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఏర్పాటు కొరకు నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం వితరణ చేశారు. మంగళవారం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు వారి స్వగృహంలో బొమ్మనహాళ్ మండలం కురవల్లి గ్రామానికి చెందిన వాల్మీకి సోదరులు వాల్మీకి అధ్యక్షున్ని కలుసుకొని మార్చి 4 వ తేదీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన విషయం పై వివరించడంతో విరాళం ఇచ్చేందుకు సుముకథ వ్యక్తం చేశారు. ఆ సంక్షేమ సేవా సమితి యువత హరీష్ కుమార్ తదితరులతో కలిసి రూ.10 వేల 100 లు విరాళం ఇచ్చి ఎలాంటి పొరపొచ్చలు లేకుండా ఐకమత్యంతో మహర్షి వాల్మీకి నూతన విగ్రహ ప్రతిష్టాపన దిగ్విజయంగా నిర్వహించాలని విరాళ మందుకున్న వాల్మీకి సోదరులకు అధ్యక్షుడు సూచించారు. విరాళం అందుకున్న ఆ గ్రామం వాల్మీకి సంఘం సభ్యులు విరాళాధాతకు కృతజ్ఞతలు తెలిపి అభినందించి విరాళం కోసం వచ్చిన మాకు సహకరించినందుకు ధన్యవాదములు తెలుపుకుంటున్నామన్నారు. కోట్లకు పడగెత్తిన మహానుభావులు ఎందరో ఉన్నారని సహాయం చేసే గుణం కొంతమందికే ఉందని కష్టపడి ఒక స్థాయికి ఎదిగిన మీరు మాత్రమే ఎన్నో పుణ్య, సేవా కార్యక్రమాలకు విరాళాలు అందించి అందరి మన్ననలు పొందుతున్నారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. పలు రకాల విరాళాల కోసం మీ వద్దకు వచ్చిన వారిని సంతృప్తి పరుస్తూ మీకు తోచినంత విరాళం ఇస్తూ చిరునవ్వుతో పంపుతున్న మీకు ఆ భగవంతుని కృప ఎల్లవేళలా ఉంటూ మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ఆశీర్వాదం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నామని విరాళం పొందిన వాల్మీకి సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎన్. టి.సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న , వాల్మీకి యూత్ లీడర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం జగన్ రెడ్డి ఏపీని బీహార్ చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

కార్యాలయాల వద్ద విధ్వంసాలు సృష్టించే వరకు వైసీపీ నేతలు వెళ్లారన్నారు. పోలీసులు గన్నవరంలో విధ్వంసానికి పాల్పడిన వైసీపీ శ్రేణులను వదిలేసి, టీడీపీ వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి అరెస్టులు చేయటం ఏంటని ఆమె ప్రశ్నించారు. పోలీసులు మరీ ఇంత దిగజారి ఒక పార్టీకి కొమ్ముకాయడం గతంలో ఎప్పుడూ చూసి ఎరుగమని సునీత అన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ గుండాలు దాడి చేసి.. అక్కడ కంప్యూటర్లు, ఫర్నీచర్ ధ్వంసం చేశారన్నారు. అంతటితో ఆగకుండా ఆఫీస్ ఆవరణలో ఉన్న వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టారన్నారు. కత్తులతో టీడీపీ ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చించివేసి.. ఓ కారు అద్దాలను ఇటుకలతో బద్దలు కొట్టి బీభత్సం సృష్టిస్తుంటే.. పోలీసులు ఏం చేశారని నిలదీశారు. జగన్ మార్క్ అరాచకాన్ని, సంస్కృతిని, దౌర్జన్యాలను ఇక్కడ చూపించారన్నారు. పట్టాభిని పోలీసులు అరెస్టు చేసి.. ఎక్కడ ఉంచారో చెప్పకుండా హింసించి ఈరోజు సాయంత్రం కోర్టులో హాజరు పరిచారు. అంతకు ముందు వారి కుటుంబ సభ్యులు అల్లాడిపోతున్నా.. పోలీసులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. గన్నవరం ఘటనకు పూర్తిగా జగన్ రెడ్డి, వల్లభనేని వంశీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న బోడే ప్రసాదును దౌర్జన్యంగా ఎత్తుకెళ్లారని, జిల్లా ముఖ్య నాయకులు కొంతమందిని గృహ నిర్బంధం చేసి, మరి కొంతమందిని ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, కార్యకర్తలను, నాయకులను లాక్కెళ్లారని మండిపడ్డారు. ఈ సంఘటనలన్నీ చూస్తుంటే రాష్ట్రంలో పరిపాలన, చట్టం లేదని.. డీజీపీ ఆఫీస్ మూసేసు కున్నారా అన్న అనుమానం కల్గుతోందన్నారు. గన్నవరం ఘటనలో దాడులు చేసిన గూండాలను, వల్లభనేని వంశీని అరెస్టు చేయాలన్నారు. ఇప్పటికైనా ఈ దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించి.. పోలీసు వ్యవస్థ ఉందన్న నమ్మకాన్ని కల్గించాలని పరిటాల సునీత డిమాండ్ చేశారు.

## రైలు కిందపడి గుర్తుతెలియని యువకుడు మృతి

**నల్లచెరువు, ఫిబ్రవరి 21, మనం న్యూస్ :**

నల్లచెరువు మండల పరిధిలోని జోగన్నపేట సమీపంలో రైలు కింద పడి యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు రైల్వే పోలీసులు యస్.ఐ.రహీం ,తెలిపిన వివరాల మేరకు తిరుపతి నుండి కదిరికి వెళ్తున్న ప్యాసింజర్ రైలుకి ఎదురుంగ మధ్యాహ్నం 12. గంటల సమయంలో యువకుడు నిలబడగా రైలు గుద్దడంతో యువకుడి శరీరం అంతా చల్లాచదురైందని, తాను ధరించిన దుస్తులు జర్కిన్ టైప్ జిప్పు కలిగిన టీ షర్ట్ , తెల్ల షర్టు, బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్, యువకుడు ధరించినట్లు తెలిపారు.యువకుని వయసు 20 నుంచి 22 సంవత్సరాలు లోపు ఉంటుందని తెలియజేశారు. పూర్తి వివరాలు దర్యాప్తు చేసిన అనంతరం తెలియజేస్తామని తెలిపారు.





## యాక్టివా, టీవీఎస్ ఎక్సెల్, యూనికాన్ బైకులకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు..

**అనంతపురం, ఫిబ్రవరి 21 మనం న్యూస్ :**

స్థానిక ఖాజా నగర్ గంగా గౌరి టాకీస్ వెనుకాల ఉన్న చాపల గుంత దగ్గర మూడు ద్విచక్ర వాహనాలకు గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఖాజా నగర్ కు చెందిన జగన్నాథతో పాటు చుట్టుపక్కల ప్రజలకి సంబందించిన మూడు బైక్ లను ఇంటి ముందర పార్కింగ్ చేయగా వాటిని దుండగులు నిప్పు పెట్టారు. ఇందులో యూనికాన్ సీసీ నెంబర్ 150, యాక్టివా, టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాలు కలవు. ఈ విషయమై భాదితులు ఒకటవ నగర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పి.ఎం.కె.కె.వై. పథకం ద్వారా ఉపయోగపడే పనులు చేపట్టాలి.



**పుట్టపర్తి, ఫిబ్రవరి21మనం న్యూస్**

ప్రధాన మంత్రి ఖనిజ్ క్షేత్ర కళ్యాణ్ యోజన పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే మంచి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అయన మైనింగ్ ప్రాంతాలలో పి.ఎం. కె. కె. వై. పథకం కింద, మైనింగ్ కంపెనీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మైనింగ్ ప్రభావిత ప్రజల సంక్షేమం కోసం రాయల్టీలలో పది శాతం నుండి 30 శాతం వరకు అందించాలన్నారు.మంత్రి ఖనిజ్ క్షేత్ర కళ్యాణ్ యోజన క్రింద జిల్లా

## జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్

మినరల్ ఫౌండేషన్స్ ద్వారా ఉత్పత్తి చేయబడిన నిధులను ఏ విదంగా సద్వినియోగం చేసుకోవాలన్న అంశంపై అయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ మాట్లాడుతూ మైనింగ్ సంబంధిత కార్యకలాపాల వల్ల ప్రభావితమైన ప్రాంతాలు, ప్రజల సంక్షేమం కోసం ప్రాథమిక సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు,ప్రాజెక్టులకు అనుబంధంగా మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులు, కార్యక్రమాలను అమలు చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. తాగునీటి సరఫరా, ఆరోగ్య సంరక్షణ, పారిశుధ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి, స్త్రీ,శిశు సంరక్షణ, తదితర అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. వృద్ధులు వికలాంగుల సంక్షేమం, పర్యావరణం, నైపుణ్యాభివృద్ధికి ఈ ప్రాంతాలు మొత్తం నిధుల వాటాలో 60శాతం వినియోగిస్తాయన్నారు. మిగిలిన నిధులను రోడ్లు, వంతెనలు, జలమార్గాల ప్రాజెక్టులు, నీటిపారుదల, ప్రత్యామ్నాయ వనరుల తయారీకి వినియోగిస్తారన్నారు. ఈ పథకంలోని నిధులు జిల్లా మినరల్ ఫౌండేషన్స్ రూపంలో వస్తుందన్నారు.



## గన్నవరం ఘటనపై బగ్గుమన్న టిడిపి శ్రేణులు. అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు.

**అనంతపురం. ఫిబ్రవరి 21 మనం న్యూస్:**

గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై జరిగిన దాడికి నిరసనగా టిడిపి శ్రేణులు బగ్గుమన్నాయి. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాలతో మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దేశం కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టూ టౌన్ పోలీసులు అక్కడకు చేరుకొని బలవంతంగా స్టేషన్ కు తరలించారు. ఓ సందర్బంలో టిడిపి శ్రేణులకు పోలీసుల మధ్య వాగ్వాదంతో పాటు తోపులాట జరిగింది. సొంత పూచికత్తుపై మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత నాయకులు సుధాకర్ యాదవ్, బొమ్మినేని శివలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికార మదంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తోందన్నారు. అధికారం శాశ్వతం కాదన్నది వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. అప్పుడు చర్యకు ప్రతిచర్య ఉంటుందన్నారు. పట్టపగలే తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై విచ్చలవిడిగా దాడులు చేస్తుంటే, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని వారు ప్రశ్నించారు. నియంత్రించాల్సిన పోలీసులే తిరిగి తెలుగుదేశం పార్టీ వారిపై కేసులు పెడుతున్నారని దేశం నాయకులు ఆరోపించారు. పోలీసుల నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అప్పుడే సామాన్యులకు సైతం ప్రజాస్వామ్యం పై నమ్మకం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుమహిళ నాయకురాలు విజయ శ్రీ రెడ్డి, స్వామి దాస్, నారాయణ స్వామి యాదవ్, గోపాల్ గౌడ్, పూల బాషా, దూదేకుల రఫీ, మనోహర్, చిరోళ్ళ రామాంజనేయులు, సున్నం శ్రీనివాసులు, మురళి, ముబారక్, నరేష్, ఆటో శంకర్, మనోహర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలి.

మొదటి పేజీ తరువాయి

చిన్నపల్లి జడ్పీ హైస్కూల్, ఎనుములపల్లి హైస్కూలు ను పరిశీలించారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో లైటింగ్ ఏర్పాట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 43000 మంది పట్టభద్ర ఓటర్లు,3200 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు. 86 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశామన్నారు.వాటిని 11 రూట్లుగా విభజించామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టీఎస్ చేతన్, హెచ్.ఎం. ప్రభావతి,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాక్షన్ నియంత్రణ కోసం నిరంతర నిఘా కొనసాగించాలి.

- డి.ఐ.జి. రవిప్రకాష్.

**జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించిన డి.ఐ.జి.**

**అనంతపురం. ఫిబ్రవరి 21 మనం న్యూస్ ప్రతినిధి.**

ఫ్యాక్షన్ నియంత్రణ కోసం నిరంతర నిఘాను కొనసాగించాలని అనంతపురం రేంజ్ డి. ఐ. జి. రవిప్రకాష్ ఆదేశించారు. మంగళవారం




జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని డి.ఐ.జి రవిప్రకాష్ ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లితో కలిసి వార్షిక తనిఖీ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయం, స్పెషల్ బ్రాంచి, డీసీఆర్బీ, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం, తదితర విభాగాలలో అన్ని రికార్డులు చూసి, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా డి ఐ జి రవిప్రకాష్ మాట్లాడుతూ జిల్లా స్పెషల్ బ్రాంచి వారు పటిష్టమైన సమాచార వ్యవస్థతో నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు.. భూకబ్జాదారులు, అరాచక శక్తుల, కిరాయి హంతకుల ముఠాల కదలికలపై నిఘా వేయాలన్నారు.ఫ్యాక్షన్ నియంత్రణ కోసం నిరంతర నిఘా కొనసాగించాలన్నారు..ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలు, ఫ్యాక్షనిస్టులు, వారి అనుచరుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ వైరి వర్గాలు, పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్ పట్ల దృష్టి సారించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అసాంఘిక శక్తుల,చట్ట వ్యతిరేక కార్యకలాపాల సమాచార సేకరణపై దృష్టి పెట్టాలన్నారు.ముఖ్యంగా రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ , రిమోట్ విలేజీలను గుర్తించాలన్నారు.ఆయా గ్రామాల్లో గొడవలు జరుగకుండా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు.ఎస్సై ల నుండీ డీఎస్పీల వరకు అందరూ అధికారులు ఆయా గ్రామాలను సందర్శించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫోర్జరీలు, భూకబ్జాలు, దౌర్జన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్పీలు, సి.ఐ లు తమ పరిధిలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందితో క్రైం మీటింగులు పెట్టుకుని ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి ప్రొసీడింగ్స్ పంపాలన్నారు.సిసి టీఎన్ఎస్ లో వివరాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు.. ఎస్ హెచ్ ఆర్ సి, ఎన్ హెచ్ ఆర్ సి పిటీషన్లపై నిర్లక్ష్యం లేకుండా చట్టపరంగా వ్యవహరించాల న్నారు.సైబర్ నేరాల్లో పురోగతి సాధించాలన్నారు.. ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన తేవాలన్నారు. మహిళా పోలీసులను సమన్వయం చేసుకుని మహిళలపై నేరాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీసీఆర్బీలోని అన్ని విభాగాలకు సంబంధించిన ఫైళ్లను కంప్యూటరైజ్డ్ చేయాలన్నారు.ఇలా చేస్తే నేరం జరిగిన వెంటనే సాఫ్ట్ కాఫీలను ఆయా పోలీసు అధికారులకు పంపే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడుతో పాటు పలువురు సి.ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం టీడీపీ బలమెంతో లోకేష్ పాదయాత్రలో చూపిద్దాం..

• పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ పిలుపు. • దాడితోటలో రైతుల నుంచి భూములు ఎందుకు తీసుకున్నారు.?





**ధర్మవరం. ఫిబ్రవరి 21 మనం న్యూస్ :**

ధర్మవరం టీ.డి.పి.బలమెంతో నారా లోకేష్ పాదయాత్రలో చూపిద్దామని నియోజకవర్గం దేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మంగళవారం అయన తాడిమర్రి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. ముఖ్యంగా ధర్మవరం అంటే టీడీపీకి అడ్డాగా ఉందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలంటూ ఆయన పార్టీ శ్రేణులకు అయన పిలిపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకులను సమాయత్తం చేసేందుకు తాడిమర్రి మండలంలోని నార్సింపల్లి, ఆత్మకూరు, తాడిమర్రి, దాడితోట, చిల్లవారిపల్లి పంచాయతీల్లో శ్రీరామ్ పర్యటించారు. గ్రామాల్లో నాయకులతో సమావేశమై.. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర గురించి వివరించారు. ఎన్నో ప్రయాసలకోర్చి లోకేష్ ప్రజలకోసం నాలుగు వందల రోజులు, 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారన్నారు. కుటుంబాన్ని కూడా వదిలి ఇలా పాదయాత్ర చేయడం మామూలు విషయం కాదన్నారు. అందుకే ఆయనపై ప్రజల్లో మరింత గౌరవం పెరిగిందన్నారు. కేసులు వస్తాయని.. ఇబ్బందులు పెడతారని తెలిసినప్పటికీ ధైర్యంగా అడుగులు ముందుకేస్తున్నారన్నారు. ప్రజలు ప్రత్యేకించి యువత కోసం లోకేష్ చేస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు కూడా పాదయాత్రలో పాల్గొనే విధంగా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. లోకేష్ దృష్టికి ప్రజా సమస్యలు తీసుకెళ్తే.. భవిష్యత్ లో వాటి పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. అన్ని వర్గాలు వైసిపి పాలనతో విసిగిపోయారన్నారు. లోకేష్ పాదయాత్ర ద్వారా ప్రజలకు ధైర్యం ఇద్దామన్నారు. ధర్మవరం నియోజకవర్గం అంటే మొదటి నుంచి టీడీపీకి పెట్టని కోటగా ఉందని.. ఇక్కడ కొందరు నాయకులు మారారు కానీ.. శ్రేణులు మాత్రం పార్టీ వదల్లేదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీ కోసం కార్యకర్తలు పని చేస్తున్నారన్నారు. ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ ఎంత బలంగా ఉందో.. లోకేష్ పాదయాత్రలో చూపిద్దామన్నారు. మరోవైపు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

**దాడితోటలో భూములు ఎందుకు తీసుకున్నారు?**

రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏంటో చంద్రబాబు చేసి చూపించారని పరిటాల శ్రీరామ్ అన్నారు. దాడితోట పంచాయతీలో ఆయన పర్యటిస్తున్న సమయంలో రైతుల నుంచి భూములు తీసుకున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడ పవర్ కంపెనీల కోసం సుమారు 4వందల ఎకరాలు భూములు తీసుకున్నారన్నారు. అయితే ఇప్పటి వరకు ఇక్కడ రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. భూములు ఇచ్చిన రైతుకుటుంబాలకు ఉద్యోగాలు ఎప్పుడు కల్పిస్తారని శ్రీరామ్ ప్రశ్నించారు. గతంలో కియా కోసం భూములు తీసుకుని రైతులకు పరిహారం ఇవ్వడంతో పాటు ఒక బెంచ్ మార్క్ కంపెనీ స్థాపించారన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో అందరికీ తెలుసన్నారు. అభివృద్ధి అంటే ఇలా చేయాలి కానీ భూములిచ్చిన రైతులను అయోమయ స్థితిలోకి నెడుతున్నారని శ్రీరామ్ విమర్శించారు.

# అక్రమంగా తరలిస్తున్న 50.87 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత. ఐదు వాహనాలు సీజ్.





**అనంతపురం. ఫిబ్రవరి 21 మనం న్యూస్**

అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను మంగళవారం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. కుందుర్పి మండలం నుంచి తెనగల్లు మీదుగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న ఐదు ఆటోలు,ఒక ఒమిని వాహనాన్ని సీజ్ చేసినట్లు విజిలెన్స్ ఎస్సై శేష గిరి తెలిపారు. ఈ వాహనాల్లో 91 బస్తాల బియ్యం వుంది. తూకం వేస్తే 50 క్వింటాళ్ల 87 కేజీలుంది. స్వాదీనం చేసుకున్న ఈ బియ్యాన్ని కంబదూరు స్టాక్ పాయింట్ కు అప్పచెప్పారు. వాహనాలను కంబదూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆటో లు, ఓమిని బస్ డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసారు.

## టింబక్టు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం







**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 21 మనం న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని టింబక్టు కలెక్టివ్ చిగురు కార్యక్రమం ఆధ్వర్యం లో న్యామద్దల రోడ్డు చిన్నపిల్లలు యువత వనరుల ప్రాణాంగము నందు సైన్స్ దినోత్సవం ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక జడ్పీహెచ్ హైస్కూల్ ,మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ పాఠశాల, మరియు న్యామద్దల, వెంకటంపల్లి, ప్రకృతి బడి, నాగసముద్రం పాఠశాలల విద్యార్థులు 150 సైన్సు నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలుగా చిగురు కార్యక్రమం ఆధ్వర్యంలో బాలల హక్కులు పర్యావరణం ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది . మారుమూల గ్రామాలలో ఉన్న పిల్లలకు సైతం సైన్స్ పై అవగాహన పెంపొందించడానికి సైన్సు కార్యక్రమాలు గతంలోమూడు సి ఆర్ సి వేదికగా నిర్వహించామని చిగురు మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురు కార్యకర్తలు అడవి రాముడు, అలివేలమ్మ, పోతలయ్య, మంజుల, కల్పన, రాధాదేవి, టింబక్టు కలెక్టర్ మేనేజర్ రమేష్, చిరంజీవి, రవి, తిరుమల ,జాపర్ సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25 లోపు పంట నమోదు చేసుకోండి

- రైతులకు వ్యవసాయ అధికారి డి.శ్రీలత సూచన



**లేపాక్షి, మనం న్యూస్ ఫిబ్రవరి 21:**

2022 -23 సంవత్సరం రబీ పంటకు గాను లేపాక్షి మండలంలో ఇప్పటి వరకు 903 మంది రైతులకు గాను11 42 ఎకరాలు పంట నమోదు చేయ డం జరిగినది. ముఖ్యంగా ఈనెల 25వ తేదీలోపు పంట వేసిన ప్రతి ఒక్క రైతు తమ ఆర్బికే సిబ్బందితో పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.శ్రీలత తెలియజేయ డం జరిగినది. అలాగే ఈ సంవత్సరం అధిక వర్షాలు పడటం వలన బోరు బావులు కింద వరి మరియు మొక్కజొన్న పంటలు ఎక్కువగా సాగు చేయడం జరిగినది. కావున రబీ లో పంట వేసిన ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట నమోదు చేయించుకొని ఈ కేవైసీ కూడా నిర్ణీత గడువులో సంబంధిత ఆర్.బి.కె సిబ్బంది దగ్గర వేయించుకోవాలని తెలియజేయడం జరిగినది.

## పూడిక తీత పనిని పరిశీలించిన ఎంపీడీఓ...

**నల్లచెరువు, పిబ్రవరి ,21, మనం న్యూస్ :**



నల్లచెరువు మండలం అల్లుగుండు గ్రామం ఉపాధి హామీ లో భాగంగా అమృత్ సరోవర్ స్కీం ద్వారా అలుగుండు పాలకమ్మా చెరువు పూడిక తీత పనిని ఎంపీడీఓ శకుంతల పరిశీలించారు. పని గురించి, దినసరి వేతనం 257.రావాలంటే తీసుకోవలసిన జాగ్రత్త లు గురించి, వివరించడం జరిగింది కూలీలు ను ఇంకా ఎక్కువ శాతం పెంచాలని టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించడం జరిగింది. ఇందులో ఎపివో మంజుల, ఈసీ బాలు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్ , జహీర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, విశ్వనాథ్ రెడ్డి ,అలుగుండు, గ్రామపంచాయతీ కూలీలు అందరూ పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయంలో ఘనంగా వసంతోత్సవం



**లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 21:** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం లేపాక్షి గ్రామంలో వెలసి వున్న ప్రసిద్దిగాంచిన శ్రీ వీరభద్రస్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటలకు కార్యనిర్వహణాధికారి ఎం హెచ్ నరసింహ మూర్తి ఆధ్వర్యంలో అర్చకులు అభిషేకార్చనలు, వసంతోత్సవము, మరియు ధ్వజ అవరోహణ కార్యక్ర మము నిర్వహించారు. అదేవిధంగా మంగళవారం రాత్రి 7 గంటలకు శయనోత్సవ కార్యక్రమము తో మహాశివరాత్రి ఉత్సవాలు ముగుస్తాయి అని కార్యనిర్వాహణాధికారి ఎం హెచ్ నరసింహమూర్తి తెలిపారు.

# రైతులు తప్పనిసరిగా ఈకెవైసి చేయించుకోండి

- ఏఓ వీరనరేష్



**మడకశిర, ఫిబ్రవరి 21, మనంన్యూస్ :** రబీ 2022 సీజన్లో వేసిన పంటలకు ఈక్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులందరూ కూడా తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేసుకోవాల్సిందిగా ఏఓ వీరనరేష్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ కేవైసీ పూర్తి చేసుకున్న రైతులకు మాత్రమే క్రాప్ ఇన్సూరెన్స్, సున్నా వడ్డీ, పంట రుణాలు వర్తించబడతా యన్నారు. కావున ఈ కేవైసీ ఆయా గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రం అధికారిని సంప్రదించి పూర్తి చేసుకోవాల్సిం దిగా ఆయన కోరాడు. ఈ కేవైసీ పూర్తి చేసుకోవలసిన చివరి తేదీ ఫిబ్రవరి 25 లోపల చేసుకోవాలన్నారు.





# శోభాయమానంగా శివపార్వతుల పూలపల్లకి

**- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్**

**- వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 21:**

మండల కేంద్రంలోని శ్రీ దుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయం నందు సోమవారం రాత్రి శివపార్వతులను పూలపల్లకిలో ఊరేగించడం జరిగింది.లేపాక్షి మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నారాయణస్వామి సహకారంతో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ ఇంఛార్జి,ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ముఖ్య అతిథిగా వచ్చారు.అనంతరం అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వినియోగం గావించారు. అనంతరం రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజాము 5 గంటల వరకు స్వామి వారి ముత్యాలపల్లకిని లేపాక్షి వీధుల గుండా ఊరేగించారు.గ్రామస్తులు పెద్దఎత్తున స్వామివారికి పూజలు చేయించారు.ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు. అదేవిధంగా కీలుగుర్రాలు, మాన బొమ్మలు, వివిధ వేషధారణతో చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. గంటల తరబడి భక్తులు కీలుగుర్రాలు, మరియు మానబొమ్మల నృత్యాలను తిలకించారు.అదేవిధంగా ఎస్ సి కాలనీ లో పౌరాణిక నాటకం ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున భక్తులు తిలకించడం జరిగినది.ఈ కార్యక్రమములో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా డిఎస్పీ యశ్వంత్ సూచనలతో హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్,లేపాక్షి ఎస్ ఐ మునీర్ అహ్మద్ పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 26న పావగడకు గాలిజనార్దన్ రెడ్డి రాక

**- నాగేంద్ర కుమార్**

**మడకశిర,ఫిబ్రవరి 21,మనంన్యూస్:**



ఇదే నెల 26న ఆదివారం పావగడకు కర్నాటకలో కొత్తగా స్థాపించిన కల్యాణ రాజ్య ప్రగతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గాలి జనార్దన్ రెడ్డి వస్తున్నట్లు ఆ పార్టీ పావగడ అభ్యర్థి,సమాజాసేవకుడు నేరలకుంటే నాగేంద్ర కుమార్ తెలిపాడు. మంగళ వారం మనం ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ కొత్తగా రాజకీయ పార్టీ స్థాపించి తొలిసారిగా పావగడకు వస్తున్న పార్టీ అధ్యక్షులు గాలి జనార్దన్ రెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.పట్టణంలోని గురు భవనం మైదానంలో బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున జనార్దన్ రెడ్డి అభిమానులు, యువకులు,అన్నివర్గాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాల్సిందిగా నాగేంద్ర కుమార్ కోరాడు.

# దళితులకు భూ హక్కులను కల్పించండి.



**సోమందేపల్లి, ఫిబ్రవరి 21,మనంన్యూస్:**

మండల పరిధిలోని కేతగాని చెరువు గ్రామానికి చెందిన దళితుల భూమి హక్కులు కల్పించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ మురళీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతగాని చెరువు గ్రామ రెవిన్యూ పొలంలోని సర్వే నెంబర్ 323లో 1.17 సెంట్ల భూమి 17 దళిత కుటుంబాలకు చెందిన పూర్వపు వారసత్వ స్వాధీన అనుభవంలో ఉన్నామని ఈ భూమిలో డాక్యుమెంట్ నెంబర్121-2008 మేరకు నివాసాలు, గడ్డివాములు ,పాల డైరీ ఏర్పాటు చేసుకుని 30 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్నామని రెవిన్యూ అధికారులు హద్దులు ప్రకారం సర్వే చేసి మా ఆస్తులు మాకు స్వాధీనం చేసి రెవిన్యూ రికార్డుల యందు హక్కు దారులుగా నమోదు చేసి దళితులమైన మాకు చట్టం ప్రకారం న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం ప్రకారం సర్వే చేసి న్యాయం చేస్తామని తాసిల్దార్ మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, సభ్యులు రవి, నాగభూషణ, శీలా నారాయణస్వామి, దళితులు అంజనమ్మ ,వెంకట లక్ష్మమ్మ, హనుమక్క, సంజీవమ్మ, అంజనప్ప, నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు లేక వెలవెల బోయిన ఎంపీడీవో కార్యాలయం





**అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 21:**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సిబ్బంది లేకపోవడంతో వివిధ పనుల కోసం కార్యాలయం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, మంగళవారం మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయ సిబ్బంది ఎవరు కూడా కార్యాలయానికి రాకపోవడం కార్యాలయానికి రాకపోవడంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు,కార్యాలకు వచ్చే ప్రజల తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయం నిత్యం అధికారులు సమయపాలన పాటించకుండా ఎప్పుడు చుట్టపు చూపుగా వచ్చి పోతుంటారని దానితో మేము పనులు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తో పాటు ఏవో సీనియర్ అసిస్టెంట్ జూనియర్ ఉన్న ఏ రోజు కూడా కార్యాలయానికి సకాలంలో హాజరు కాలేదని అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు, వేసవికాలం సమీపిస్తూ ఉండటంతో గ్రామాలలో త్రాగునీరు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, త్రాగునీటి సమస్య తీర్చాలని ఎంపీడీవో కార్యాలయానికి వస్తే ఇక్కడ మాత్రం అధికారులుఖాళీ సీట్లు దర్శనమిస్తుండడంతో చేసేదిలేక ప్రజలు అధికారులు కోసం వేచి చూసి తిరిగి వెళ్ళిపోన్నారు, ఇకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలైన పెన్షన్లు ఆసరా జగనన్న తోడు చేయుత తదితర పథకాలు పథకాలు కోసం దరఖాస్తు చేసుకున్నందుకు, కార్యాలయానికి వస్తే కనీసం ఏ ఒక్క అధికారి కూడా లేకపోవడంతో తీవ్ర నిరాశతో వెన్ను తిరుగుతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వ గేహరీజర్ అయిన అధికారులపై చర్య తీసుకొని సకాలంలో ఉద్యోగులు విధులు హాజరు కావాలని పలువురు కోరుతున్నారు.

# రు.7.50 లక్షల విలువగల బ్యాగును రైలులో మరచి వెళ్లిన మహిళ.

**అప్పగించి నిజాయితీని చాటుకున్న ఆర్.పి.ఎఫ్. పోలీసులు.**



**ధర్మవరం. ఫిబ్రవరి 21 మనం న్యూస్**

ఓ రైలులో ప్రయాణిస్తున్న అనంతపురంకు చెందిన ఓ యువతి తాను రైలు దిగేప్పుడు ఎంతో విలువైన వస్తువులున్న బ్యాగును మరచి వెళ్ళింది. ఇంటికి వెళ్లిన తర్వాత ఆమెకు గుర్తుకు వచ్చింది. వెంటనే ఆమె ఆర్ పి ఎఫ్ పోలీసులకు పిర్యాదు చేసింది. పోలీసులు రైలులో బ్యాగును కనుగొని ఎంతో నిజాయితీగా ఆమెకు అప్పగించారు. ఈ సంఘటన మంగళవారం ధర్మవరం రైల్వే పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. సోమవారం తెల్లవారుజామున 5 గంటల 40 నిమిషాలకు కాచిగూడ నుంచి బెంగళూరుకు వెళుతున్న రైలులో అఖిల అనే యువతి తన కుటుంబ సభ్యులతో కలసి అనంతపురం వరకు ప్రయాణించింది. అనంతపురం రైల్వే స్టేషన్ లో ఆమె రైలు దిగేప్పుడు ఓ బ్యాగు మరచి వెళ్లారు.ఇంటికి వెళ్ళాక చూసుకుంటే తన బ్యాగును రైలులో మరిచిపోయినట్లు గ్రహించారు. వెంటనే బ్యాగు విషయం ఆర్పిఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ 139 కు ఫోన్ చేసి చెప్పారు. ఎదో విదంగా తమ బ్యాగును వెతికించి న్యాయం చేయాలని కోరారు.తన బ్యాగు కాచిగూడ- యలహంక రైలులో మిస్ అయ్యిందని తెలిపారు.ఈ సమాచారాన్ని ఆర్పిఎఫ్ సెక్యూరిటీ కంట్రోల్ వారు ధర్మవరం ఆర్పిఎఫ్ వారికి సమాచారాన్ని అందజేశారు. అక్కడే విధులలో ఉన్న ఇన్స్పెక్టర్ తక్షణమే స్పందించి, రైల్వే విధులు నిర్వర్తిస్తున్న ట్రైన్ ఎస్కార్ట్ స్టాఫ్ ను అలర్ట్ చేసారు.ట్రైన్ ఎస్కార్ట్ సిబ్బందికి ఎస్-6 కోచ్ లో బ్యాగు దొరికింది.ఈ విషయాన్ని సెక్యూరిటీ కంట్రోల్ కి తెలియజేయగా అఖిలతోపాటు వారి కుటుంబ సభ్యులు మంగళవారం ధర్మవరం ఆర్పిఎఫ్ కార్యాలయానికి చేరుకున్నారు. రైల్వే పోలీస్ సీఐ బోయ కుమార్ బ్యాగు పోగొట్టుకున్న వారికి అందజేశారు.రైల్వే పోలీసులు ఆ బ్యాగును తెరిచి చూడగా అందులో 12 తులాల బంగారం, 10 తులాల వెండి, ఒక లాప్ టాప్ ఉంది. బ్యాగులోని వస్తువుల విలువ రు.7.50 లక్షలు.ఇవి అఖిల తన పెళ్లికోసం బ్యాగులో తీసుకు వెళ్తోంది.ఎంతో విలువైన వస్తువులు, ఆభరణాలున్న బ్యాగును ఎంతో నిజాయితీగా పోగొట్టుకున్న అఖిలకు అందించడంతో ఆమె ఆర్పిఎఫ్ సిఐతోపాటు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోవిందవాడ గ్రామంలో

# దూలం లాగుడు పోటీలు

**● ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరు**

**● ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు**

**బొమ్మనహాల్, ఫిబ్రవరి 21,మనంన్యూస్:**



మండల పరిధిలోని గోవింద వాడ గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ యణ్ణే రంగస్వామి జాతర కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగానే మంగళవారం దూలం లాగుడు పోటీలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కు ప్రజలు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం దూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భం గా పోటీలలో గెలుపొందిన వారికి నేరుగా కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకుమునుపే శ్రీ యణ్ణే రంగస్వామిని పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.